# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

సోమవారం 17, ఏప్రిల్ 2023 | 16 పేజీలు


## మూడు తండాల రోడ్ల అభివృద్ధికి రూ.1.85 కోట్లు నిధులు మంజూరు

**- రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి ఈశ్వర్**



**పెగడపల్లి, ప్రభాతవార్త :** మండలంలోని మూడు తండాల రోడ్ల అభివృద్ధి కోసం రూ.1.85 కోట్లు ట్రైబల్ వెల్ఫేర్ శాఖ నుండి నిధులు మంజూరు చేసినట్లు రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రభాత వార్తతో ఆదివారం ఫోన్లో మాట్లాడి వివరాలు తెలిపారు.

16లో...

### రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 35

సహర్
ఉ॥ 04 : 32



# అమ్మకు ఆపద

## తల్లిలాంటి వేపకు మాయదారి రోగం

**మోడువారుతున్న ఔషధ మొక్క**

**ఫోమాప్సిస్ శిలీంద్రం వల్ల ఎండిపోతున్న వేప**

**సస్యరక్షణ చర్యలు చేపట్టకపోతే**

**వేపచెట్టు మనుగడే ప్రశ్నార్థకం**





**జమ్మికుంట, ప్రభాత వార్త:** ఔషధ గుణాలలో అమ్మగా భావించే వేప చెట్టుకు ఆపద వచ్చింది. ఆయుర్వేదంలో సహజ ఔషధాలయంగా పేరుగాంచిన వేప ఇక చరిత్రకే పరిమితం కాబోతోంది.. ఫోమాప్సిస్ అనే శిలీంద్రాల వల్ల వేపకి ముప్పు మొదలైంది. కొన్ని సంవత్సరాల నుండి దీని బెడద ఉన్నప్పటికి గత సంవత్సరం నుండి ఇది ఎక్కువగా వ్యాపిస్తోంది. కాండం తొలిచే పురుగు చెట్లని ఎక్కువ నాశనం చేస్తుండగా ఈ పురుగు ఉనికి ఎక్కువ ఉన్న చెట్లల్లో ఈ శిలీంద్రాల ఉధృతి ఎక్కువగా ఉంటుంది. ఈ ఎండు తెగులుని కలిగించే శిలీంద్రం కొన్ని వేప చెట్లపై పెరిగే లోరంతస్, కస్కుట లాంటి రసం పీల్చే పరాన్న జీవ మొక్కల వల్ల కూడా వేప చెట్లలో నీరు తగ్గి ఎండు తెగులుకి కారణం అవుతుంది.

2లో..



2వ పేజీలో...

### రాష్ట్ర వ్యాప్తంగా 7,100 వరి ధాన్యం

## కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం**

**17 శాతం తేమ ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు తేవాలి**

**మంత్రి గుంగుల కమలాకర్**

**కొనుగోలు కేంద్రం ప్రారంభంలో అపశృతి**

**వేదిక కూలి మంత్రి గంగులకు స్వల్ప గాయాలు**

**కరీంనగర్ ప్రభాతవార్త:** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా యాసంగి పంటను కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని రాష్ట్ర బీసీ సంక్షేమ పౌరసరఫరా శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం కరీంనగర్ రూరల్ మండలం చర్లబూత్కూరు, మగ్దుంపూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యాసంగి పంట ముందుగానే కోతకు వస్తుందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 15 రోజులు ముందుగానే ధాన్యం కొనుగోలు ప్రారంభించామని తెలిపారు. ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర వ్యాప్తంగా 7100 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.



## కేసీఆర్‌ను గద్దె దించడమే నా లక్ష్యం

2లో...

### విద్యార్థుల మనోవికాసానికి

# కళలు దోహదపడతాయి

16లో...

**కరీంనగర్ ప్రభాతవార్త:** విద్యార్థుల మనోవికాసానికి కళలు దోహదపడతాయని, విద్య అంటే కేవలం పుస్తక జ్ఞానమే కాదు విద్యార్థి సర్వాంగీణ వికాసం జరిగినప్పుడే విద్యా లక్ష్యం నెరవేరుతుందని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. ఆదివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన స్వరమాధురి సమాపనోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.







# అమ్మకు ఆపద

మొదటి పేజీ తురువాయి..

వేప చెట్టు మీలియేసి కుటుంబానికి చెందినది. వేప యాంటి ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఫంగల్ యాంటీ ఏజింగ్ గుణాలను కలిగి ఉండే కల్పవృక్షం. ఇది కాన్సర్ ను దూరంగా ఉంచడంతో పాటు యోగసాధనలో కూడా ఉపయోగపడుతుంది. ప్రాచీన ఆయుర్వేద శాస్త్రం ప్రకారం వేప అనేది అన్ని ఔషధాలలోకి రారాజు. ప్రాచీనకాలం నాటి ఆయుర్వేద గ్రంథాలలో వేప చర్మ రుగ్మతలను, జుట్టు సమస్యలను ఎలా పోగొడుతుందో, ఆకలిని ఎలా పెంచుతుందో, జీర్ణక్రియను ఎలా పోగొడుతుందో, ఆకలిని ఎలా పెంచుతుందో, కడుపులోని జఠరాగ్నిని ఎలా పెంచుతుందో, శ్వాసను ఎలా మెరుగుపరుస్తుందో, మధుమేహ పరిస్థితులను నియంత్రించడానికి ఎలా సహాయపడుతుందో, గాయాలను నయం చేయడంలో ఎలా సహాయపడుతుందో, గాయాలను నయం చేయడంలో ఎలా సహాయపడుతుందో, వికారం నుండి ఎలా ఉపశమనాన్ని ఇస్తుందో రాసి ఉంది. వేపను 21వ శతాబ్దపు చెట్టుగా ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. యుఎస్ నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్స్ కూడా 1992 లో తన నివేదికలో వేప ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి ఒక చెట్టు అనే పేరుతో వేప ఔషద విలువను గుర్తించింది. వేప అనేది 4000 సంవత్సరాలకు పైగా భారతదేశంలో వాడబడుతున్న ఒక ఔషద మూలిక. వేప చెట్టు యొక్క అన్ని భాగాలు వివిధ రకాలుగా ప్రయోజనకరంగా ఉంటాయి. వాస్తవానికి వేప కూడా అరిష్ట అనగా " అనారోగ్యం యొక్క ఉపశమనం " అనే సంస్కృత పేరుతో పిలువబడుతుంది. వేప చెట్టు సాధారణంగా నిండుగా ఆకులను కలిగి ఉంటుంది. 75 అడుగుల ఎత్తు వరకు పెరుగుతుంది. ప్రస్తుతం దక్షిణ రాష్ట్రాలలో ఆకులు, కొమ్మలు, పూత చెట్టుకు చెట్టు ఎండిపోవడం జరుగుతుంది.

**వేప చెట్టుకు డై బ్యాక్ డిసీజ్...:** హెలోపెల్టిస్ అంటోని అనే టీ మస్కిటో బగ్ ఎక్కువగా టీ తోటలను నాశనం చేసేది. అయితే ఈ దోమ ద్వారా ఫామోప్సిస్ అజాడిరెక్ట అనే శిలీంద్రం ఒక చెట్టు నుండి ఇంకో చెట్టుకి ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. దీని ద్వారా డై బ్యాక్ వ్యాధీ ఎక్కువగా వ్యాపిస్తుంది. మొదటగా ఇండియాలో డెహ్రాడూన్‌లో గుర్తించడం జరిగింది. ముఖ్యంగా ఈ డై బ్యాక్ తెగులు అనేది ఇది వర్షాకాలం సమయంలో కనబడుతుంది. దీని ఉదృతి ఆగస్టు నుండి అక్టోబర్, నవంబర్ లో బాగా ఎక్కువ అవుతుంది. ఎండలు ప్రారంభం అయ్యాక తగ్గే అవకాశం ఉంది. ఆ తర్వాత మొక్క తమ యొక్క స్వయం రోగ నిరోధక శక్తి ద్వారా మళ్ళీ ఆరోగ్యంగా తయారయ్యే గుణాన్ని కలిగి ఉంటాయి. ఒకవేళ ఎక్కడ అయినా మొక్కలు ఇంకా కోలుకోకా పోతే ఒకసారి మొక్క మొదలు దగ్గర కార్బండ జిమ్ ప్లస్ మాకోజెట్ అనే మందును 3 గ్రాములు / లీటర్ నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు వేర్లు తడిచేలా పోయాలి

**దీని వ్యాప్తి...:** విత్తనంలోని పిండం పై పొరలో కూడా దీని సంతతి ఉండి వ్యాప్తికి కారణమవుతుంది. అలాగే ఒక చెట్టు నుంచి ఇంకో చెట్టుకు ఇది గాలి ద్వారా వ్యాపిస్తుంది. శిలీంద్ర రేణువులు గాలి ద్వారా వ్యాపిస్తాయి. అలాగే ఒక చెట్టు పై వాలిన కీటకాలు మరో చెట్టుపై వాలీనా వస్తుంది. వర్షపు నీరు ఒక చెట్టు నుంచి జారీ మరో చెట్టుపై పడినప్పుడు కూడా వస్తుంది. చెట్టు పెద్దదా చిన్నదా, వయసు ఎంత అనే దాంతో నిమిత్తం లేకుండా వ్యాపిస్తుంది. టీ మస్కిటో బగ్ ఎరుపు పచ్చ రంగులో ఉంటుంది. 8 మి.మీల పొడుగు ఉంటుంది. మగ పురుగులు 9 నుంచి 10 రోజుల్లో గుడ్డు పొడుగ పడుతుంది. దీని నివారణకు లాండ సహ్యాలోత్రిన్ 5 ఈసీ ని 0.6 మి.లీ లను ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి లేదా ప్రొఫెనో ఫాస్ అనే మందు ని 2 మీ.లీ ఒక లీ నీటలో కలిపి పిచికారి చేయాలి. ఈ హెలోపెల్టిస్ అంటోని మస్కిటో బగ్ ని నివారించడానికి జాతీయ ఉద్యాన పరిశోధన సంస్ధ, బెంగళూరు వారు రూపొందించిన బవేరియా బాసియన ను వారానికో సారి పిచికారి చేయడం ద్వారా ఈ పురుగు ఉదృతిని తగ్గించవచ్చు.

**గుర్తించుకోవాల్సిన కొన్ని విషయాలు...:** నర్సరీలలో విత్తే సమయంలో విత్తన శుద్ధిని కార్బండిజం శిలీంద్రం నాశకం ద్వారా చేయడం ద్వారా తెగుళ్ళు చాలా వరకు అరికట్టే అవకాశం ఉంది. ఎండిన కొమ్మలను ఎప్పటికప్పుడు పూనింగ్ చేసి తగలబెట్టాలి. వ్యాదీ బారిన పడ్డ చెట్లకు వీలైనన్ని నీళ్ళు ఇవ్వాలి. ఎక్కువ నీరు పెడితే తొందరగా కోలుకుంటుంది. చెట్టు ఎండిపోయింది అని కొట్టేయకూడదు. ఈ చెట్లకు పురుగు మందులు పిచికారి చేసే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి లేకుంటే ఆ మందు ఇతర చెట్లు, జీవులపై పడి సీతాకోకచిలుకల వంటి కీటకాలు చనిపోయే ప్రమాదం ఉంది.

**ఎండిపోతున్న వేప చెట్టు..: జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యానవన శాస్త్రవేత్త గుడిపల్లి వేణుగోపాల్**



ఫోమాప్సిస్ అనే శిలీంద్రాల వల్ల మన తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలలో వేపకి ముప్పు మొదలైంది. కొన్ని సంవత్సరాల నుండి దీని బెడద ఉన్నప్పటికి గత సంవత్సరం నుండి ఇది ఎక్కువగా గమనిస్తూ వస్తున్నాయి. కాండం తొలిచే పురుగు చెట్లని ఎక్కువ నాశనం చేస్తుంది. ఈ పురుగు ఉనికి ఎక్కువ ఉన్న చెట్లల్లో ఈ శిలీంద్రాల ఉధృతి ఎక్కువగా ఉంటుంది. ఈ ఎండు తెగులుని కలిగించే శిలీంద్రం కొన్ని వేప చెట్లపై పెరిగే లోరంతస్, కస్కుట లాంటి రసం పీల్చే పరాన్న జీవ మొక్కల వల్ల కూడా వేప చెట్లలో నీరు తగ్గి ఎండు తెగులుకి కారణం అవుతుంది. నివారణకు హెక్సకొనజోల్ లాంటి శిలీంద్ర నాశకాలనీ వాడవచ్చు. కంపోస్ట్ ఎరువు వేసి మంచి శిలీంద్రాలు, బాక్టీరియాను పెంపొందించి ఆ తెగులు చంపేస్తుందని తెలిపారు.

# కేసీఆర్‌ను గద్దె దించడమే నా లక్ష్యం

మొదటి పేజీ తురువాయి..

### - బిజెపి కళ్ళు తెరిస్తే మాడిపోతావ్... కేసీఆర్
### - హుజూరాబాద్ సిఐని సస్పెండ్ చేయాలి
### - హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హుజూరాబాద్, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రాజ్యాంగానికి వ్యతిరేకంగా పరిపాలన చేస్తున్న సిఎం కెసిఆర్‌ను గద్దె దించడమే నా లక్ష్యమని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద పట్టణ సిఐ బొల్లం రమేష్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన నాయకులను, కార్యకర్తలను అధికార పార్టీ నాయకులు పోలీసులను అడ్డం పెట్టుకొని తప్పుడు కేసులు బనాయిస్తున్నారని అన్నారు. చెల్పూర్ గ్రామ సర్పంచ్ నేరేళ్ళ మహేందర్‌గౌడ్‌పై సిఐ బొల్లం రమేష్ థర్డ్ డిగ్రీ ప్రయోగించడం సహించరానిదని అన్నారు. వెంటనే సిఐ రమేష్‌ను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రాజ్యాంగానికి అతీతంగా నిరంకుశ పాలన చేస్తున్న సిఎం కెసిఆర్‌ను అడ్డుకోవడమే లక్ష్యంగా పని చేస్తున్నానని తెలిపారు. బిజెపి కళ్ళు తెరిస్తే కెసిఆర్ మాడి మసైపోతాడని ఆయన హెచ్చరించారు. రైతుబంధు అందరికి వర్తింప చేయవద్దని అన్నందుకు, డబుల్ బెడ్ రూంలు ప్రభుత్వమే నిర్మించడం సాధ్యం కాదని చెప్పినందువల్లనే సిఎం కెసిఆర్ కక్ష పెంచుకున్నాడని అన్నారు. కెసిఆర్ చెప్పే మాటలకు చేసే పనులకు తేడా ఉంటుందని అన్నారు. హామీలు అమలు చేయాలని అన్నారు. ఎనిమిదేండ్లలో సిఎం కెసిఆర్ లక్ష కోట్ల రూపాయిలు ఎలా సంపాదించారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకెజి విషయంలో ప్రభుత్వం రాజీనామా చేయాని పరీక్షలు తిరిగి నిర్వహించాలని అన్నారు. అధికారం వచ్చిందని ఓ నాయకుడు మితిమీరి ప్రవర్తిస్తున్నాడని, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడని ఆరోపించారు. అధికారులను ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దుర్భాషలాడుతున్నాడని అతనికి పద్ధతి నేర్పించాలని విమర్శించాడు. నియమ నిబంధనలకు లోబడి పాలించకుండా ఇష్టం వచ్చిన రీతిలో పరిపాలిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి చెల్పూర్‌లో లక్ష మందితో సభ ఏర్పాటు చేస్తానని, ప్రభుత్వంపై యుద్ధం చేస్తామని అన్నారు. నియోజకవర్గంలో దళితులందరికి దళితబంధు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇంకా 3500 మందికిపైగా దళితులకు దళితబంధు రాలేదని, కొంత మంది లబ్దిదారునికి రూ. 4 నుండి 5 లక్షల మాత్రమే వచ్చాయని అన్నారు. డిసెంబర్ వరకే బిఆర్ఎస్ అధికారంలో ఉంటుందని ఆ తర్వాత సిఐ ఎక్కడా పని చేస్తారని అన్నారు. పోలీసుల అక్రమ కేసులకు భయపడవద్దని బిజెపి వారికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ధర్మారావు, బొడిగ శోభ, బిజెపి కరీంనగర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, రావు పద్మ, నాయకులు బిక్షపతి, రాకేష్‌రెడ్డి, గుగ్గిల జయశ్రీ, రమణారెడ్డి, శివకుమార్, గంగిశెట్టి రాజు, దేవేందర్‌రావు, ప్రవీణ్, నల్ల సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర వ్యాప్తంగా 7,100 వరి ధాన్యం
# కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

మొదటి పేజీ తురువాయి..



శనివారం 420 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నాలుగు కోట్ల 15 లక్షల విలువ చేసే 2000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. అవసరమైన చోట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలంటూ కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామన్నారు. అవసరమైతే కొనుగోలు కేంద్రం సంఖ్యను పెంచుతామన్నారు. రైతులు తాము పండించిన ధాన్యం రవాణాకు ఇబ్బందులు తలెత్తకుండా గ్రామగ్రామాన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రైతులు నిబంధన మేరకు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలన్నారు. ఒక్కో గ్రామంలో రెండు కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతిరోజు మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం గింజను కొనుగోలు చేస్తామన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా చూసే బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ధాన్యం కొనుగోలు కోసం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. దాన్యంలో తేమ 17 శాతం మించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. దేశంలో వర్షాకాలం, యాసంగి రెండు పంటలు పండిస్తారని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా యాసంకి పంటను కొనుగోలు చేస్తున్న ఘనత కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని అన్నారు. సమైక్య పాలనలో సాగునీరు లేక సగం భూమిపెట్టిన రోజులు ఉండేవని కానీ సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుతో మండుటెండల్లో సైతం చెరువులు మత్తడి దూకుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న వ్యవసాయ సంక్షేమ పథకాలతో తెలంగాణలో భూమికి బరువయ్యే పంటలు పండుతున్నాయని అన్నారు. రైతులకు రైతుబంధు, రైతు భీమా, 24 గంటల ఉచిత కరెంటు, సకాలంలో నీళ్లు, యూరియా బస్తాలు, కొనుగోలు కేంద్రాలే ఏర్పాటు చేశామన్నారు. రైతుల ధాన్యం కొనుగోలుకు సంబంధించిన డబ్బులను సకాలంలో వారి అకౌంట్‌లో జమ చేయడం జరుగుతుందన్నారు. రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి మోసపోకుండా మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని, రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, జిల్లా కలెక్టర్ ఆర్వి.కర్ణన్, అదనపు కలెక్టర్ జీవి శ్యాం ప్రసాద్ లాల్, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, జెడ్పిటిసి పురమల్ల లలిత, పిఏసిఎస్ చైర్మన్ శ్యాంసుందర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్ వేణి మధు, సర్పంచ్ దుబ్బేట రమణారెడ్డి, ఎంపీటీసీ బుర్ర తిరుపతి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సురేష్, శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్ డాక్టర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి గంగుల కమలాకర్ కాలికి గాయం..** కరీంనగర్ రూరల్ మండలం చర్లబుత్కూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన అనంతరం గ్రామంలో చిరుతల రామాయణం నిర్వహిస్తున్న వేదికపైకి మంత్రి గంగుల కమలాకర్ వెళ్లారు. మంత్రి గంగులతో పాటు బిఆర్‌యస్ నాయకులు వేదికపైకి చేరడంతో స్టేజి కూలిపోవడంతో మంత్రి కాలకి స్వల్ప గాయం అయింది. కాలికి ఫ్యాక్చర్ ఏమి కాలేదని వైద్య పరీక్షల అనంతరం డాక్టర్లు వెల్లడించారు. ఎడమ కాలికి గాయమై కరీంనగర్ నివాసంలో చికిత్స పొందుతున్న రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ ఆదివారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సునీల్‌రావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు జీ.వీరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్, కరీంనగర్ నగర పార్టీ అధ్యక్షుడు చల్లా హరిశంకర్, హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, అమ్జాద్, బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు యాదవ్, దూలం సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# 11వ వార్డు శాస్త్రినగర్ కాంగ్రెస్ నూతన కమిటీ

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రినగర్ 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఆదివారం మున్సిపల్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బండ తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా వెంగళ బిక్షపతి, మహిళా అధ్యక్షురాలిగా కల్వల లావణ్య, ప్రధాన కార్యదర్శురాలిగా గుండు కవిత, యువజన సంఘ ం అధ్యక్షునిగా నౌండ్ల నాగరాజు, వలస చందులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ సాయిరి పద్మ మహేందర్, సుల్తానాబాద్ మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలుక సతీష్, కుమార్, కిషోర్, రాజలింగం సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన సమస్యల్లో భాగంగా గతంలో బిసి కాలనీకి, దళిత కాలనీకి కలుపుకొని ఉన్న రహాదారిని పోలీసులు తీసేసి స్థలంలో చెట్ల పెంపకం చేపట్టడాన్ని



ఖండించారు. మళ్లీ రోడ్డు యథావిధిగా ఉండేందుకు అందరం కలిసికట్టుగా ఉండి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించుకుందామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సిఎల్‌పి నేత బట్టి పీపుల్స్ మార్చ్‌ను జయప్రదం చేయండి

## - ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సిఎల్‌పి నేత బట్టి విక్రమార్క పెద్దపల్లి జిల్లాలో చేపట్టే పీపుల్స్ మార్చ్‌ను రామగుండం కాంగ్రెస్, ఐఎన్‌టియుసి నాయకులు జయప్రదం చేయాలని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం గోదావరిఖనిలోని జనక్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈ నెల17న జెబిసిసిఐ 11వ బోర్డు 9వ మీటింగ్ కోల్‌కత్తాలో ఉందని, అదే తేదీలలో కాంగ్రెస్ సిఎల్‌పి నేత బట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పెద్దపల్లి జిల్లాలో చేపట్టడంతో తాను భాగస్వామ్యం కాలేకపోతున్నాని తెలిపారు. అయినప్పటికీ కాంగ్రెస్, ఐఎన్‌టియుసి నాయకులు పీపుల్స్ మార్చ్‌లో అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వేజ్‌బోర్డులో పాల్గొననున్న జనక్ ప్రసాద్‌ను ఐఎన్‌టియుసి నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, ఆర్జీ 1 వైస్ ప్రెసిడెంట్ సదానందం, దాస్, పోచయ్య, బుచ్చయ్య, ఆంజనేయులు,



నాగరాజు, సమ్మయ్య యాదవ్, మహేష్, స్వప్న, అన్వేష్, రాజయ్య, అల్లావుద్దీన్ తదితరులున్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**ముత్తారం/కమాన్‌పూర్, ప్రభాతవార్త.**

కమాన్‌పూర్ మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని కృష్ణా ఆర్థోపెడిక్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 200 మంది గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మట్ట శంకర్, మచ్చగిరి రాము, మండల అధ్యక్షులు జంగపల్లి అజయ్, మండల ప్రధాన కార్యదర్శులు మల్లారపు అరుణ్ కుమార్, బర్ల సదానందం, మేదరి లింగస్వామి, యువ మోర్చ అధ్యక్షులు పంతకాని విశ్వతేజ, కొయ్యాడ సతీష్, కొమ్ము శ్రీనివాస్, జంగపల్లి శేఖర్, ఇరుగురాల రమేష్, జంగపల్లి శేఖర్, గోపు పర్వతాలు, రాజు తదితరులున్నారు.



# అగ్నిమాపక వారోత్సవాలు

**హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 15:**



అగ్నిమాపక వారోత్సవాలలో బాగంగా అదివారం హాలియాలోని విజయ అస్పత్రిలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా హాలియా అగ్నిమాపక అధికారి యుగేందర్ అగ్ని ప్రమాదాల జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుకోకుండా అగ్ని ప్రమాదాలు సంబవిస్తే తీసుకోవాల్సిన చర్యలు గురించి అస్పత్రిలోని డాక్టర్లకు, సిబ్బంది, రోగులకు తెలియజేశారు. అదే విధంగా ఎప్పుడైన అగ్ని ప్రమాదం జరిగే వెంటనే 101కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మెన్ ఎమ్‌డీ నిరంజన్, డ్రైవర్, అపరేటర్ ఎస్.కె. హుస్సేన్, ఎఫ్ఎమ్ రామయ్య, సైదానాయక్, ఫైర్‌మెన్స్ కె.రాములు, సిబ్బంది, అస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**వేములవాడ, ప్రభాతవార్త :**



వేములవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోనాయిపల్లి పెట్రోల్‌ఫంప్ దగ్గర రోడ్డుపక్కన గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు పట్టణ ఇన్స్‌పెక్టర్ వెంకటేష్ తెలిపారు. సుమారు 40 సంవత్సరాల వయస్సు గల ఓ మగ వ్యక్తి మృతదేహం కనిపించినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల మార్చురికి తరలించామని, ఎవరైనా సమాచారం తెలిస్తే వేములవాడ పోలీస్ స్టేషన్‌లో సీఐ నెంబర్ 8712656413, ఎస్ఐ జి.రాంరెడ్డి నెంబర్ 9989120963 ద్వారా సంప్రదించాలని తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## కిష్టంపల్లి గ్రామ పంచాయితిగా ఏర్పాటు చేయాలి

**రామడుగు ప్రభాతవార్త:**

మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామ పంచాయితికి అనుబందంగా ఉన్న కిష్టంపల్లిని గ్రామ పంచాయితిగా ప్రకటించాలని బిఎస్పీ పార్టీ మండల అద్యక్షురాలు భూత్కురి కాంత ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 500 జనాబా కలిగిన చిన్న చిన్న తండాలను పల్లెలను గ్రామపంచాయితీలుగా ఏర్పాటు చేసిన నేపథ్యంలో అభివృద్ధికి దూరంగా ఉన్న కిష్టంపల్లిని పంచాయితీగా ఏర్పాటు చేస్తే ఆ గ్రామ ప్రజలకు విద్య వైద్యంతో పాటు అభివృద్ధి మరింత చేరువవుతుందని తెలిపారు.

## వృద్ధుని నేత్రాలు దానం

**ముత్తారం/రామగిరి, ప్రభాతవార్త.**

రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన కేశెట్టి వెంకట రమణయ్య (85) అనే వృద్ధుడు ఆదివారం ఇంట్లో మృతి చెందాడు. ఆయన నేత్రాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు రాగా, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి, సింగరేణి ఆర్జీ 3 రెస్ఎమ్ఎస్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నూక రమేష్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ప్రతినిధి కెఎస్.వాసు, టెక్నీషియన్ ఆరిఫ్ ద్వారా నేత్రాలను సేకరించారు. సేకరించిన నేత్రాలను హైదరాబాద్‌లోని వాసన్ ఐ బ్యాంక్‌కు తరలించారు. నేత్ర దాత కుటుంబ సభ్యులను ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు టి.శ్రవణ్ కుమార్, లింగమూర్తి, బీష్మాచారి, కెఎస్.వాసు అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంట పద్మ, కమాన్‌పూర్ మాజీ జడ్పిటిసి గంటా వెంకట రమణారెడ్డి, ఎంపిటిసి కొట్టె సందీప్, దొంతుల సురేష్, గంట రాజిరెడ్డి, కేశెట్టి శ్రీనివాస్, బూస మల్లయ్య, ఒడిదల శ్రీనివాస్, దొడ్ల శ్రీనివాస్, గుండా శంకరయ్య, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి నూక రమేష్ తదితరులున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**రామడుగు ప్రభాతవార్త:**



మండలంలోనిగోపాల్‌రావుపేట గ్రామంలో పూర్వపు ప్రగతి విద్యానికేతన్ లో 1997-98 సంవత్సరం పదవ తరగతి చదువుచున్న విద్యార్థులుఆదివారం శ్రీ ప్రగతి హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా గడిచిన కాలంలో జరిగిన సంఘటనల గురించి ఒకరినొకరు ప్రేమ అభిమానాలతో పలకరించుకుని ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఉద్యోగ వ్యాపార రంగాల్లో తాము స్థిరపడానికి ఎలాంటి పరిస్థితులు ఒడిదొడుకులు ఎదుంళీళీళీళీళీళ్కోవల్సి వచ్చిందో చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి విద్యానికేతన్ ప్రధానోపాధ్యాయులు రాధక్రిష్ణ, ఉపాధ్యాక్షులు శ్రీనివాస్ రెడ్డి, రమణ, సత్యానంద్, శ్రీ ప్రగతి హైస్కూల్ ప్రిన్సిపాల్ వెంకటనారాయణ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి అండగా రామన్న

**సిరిసిల్ల, ప్రభాతవార్త :**

మంత్రి కేటిఆర్ సహకారంతో సిరిసిల్ల అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బొద్దుల భాస్కర్ కుటుంబానికి రూ. 2లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వారి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజాప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్, లెంకల లక్ష్మారెడ్డి, గాజుల రామచంద్రం, వేముల రమేష్, పట్టాభి వెంకటేశ్వర్లు, డాక్టర్ రవి, గడ్డం శ్రావణ్, వొడ్నాల రాజేందర్, తవుట పూర్ణ పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో జ్ఞాన సరస్వతి సేవాదళ్ సేవలు

చొప్పదండి ప్రభాతవార్త:



సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు శనివారం వారి సేవలను అందించారు. ఈ మేరకు జ్ఞాన సరస్వతి ఆలయం ఆద్వర్యంలో కొనసాగుతున్న జ్ఞాన సరస్వతి సేవాదళ్ టీమ్ లీడర్ దండె రమాదేవి ఆద్వర్యంలో సుమారు 50 మందికి పైగా జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు వెళ్లి ఉదయం నుండి సాయంత్రం వరకు వారి సేవలను అందించారు. గత కొద్ది కాలంగా జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు పలు ఆలయాలలో నిర్వహించే కార్యక్రమాలకు ఆలయ కమిటీల నుండి ఆహ్వానం అందితే స్వచ్ఛందంగా వెళ్లి సేవలను అందిస్తున్నారు. ఈ సందర్భంగా సేవాదళ్ సభ్యులను పలువురు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

## శ్రీచైతన్య విద్యార్థులను అభినందించిన తహసీల్దార్

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు హైద్రాబాద్‌లోని హెచ్‌సిఎల్ కంపెనిలోఉద్యోగాలు రావడంతో మండల తహసీల్దార్ అంబటి రజిత వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు హెచ్‌సిఎల్ కంపెని టెక్‌బి ప్రోగ్రాం ద్వారా విద్యార్థులను కె. సహన, ఎస్. నాగవర్షిణి, సి.హెచ్. ప్రవళిక, ఎన్. అంకిత, ఎస్. నంబితశ్రీలు ఎంపిక కావడంతో వారిని అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. గ్రామీణ నేపథ్యం ఉన్న ఈ ప్రాంతంలో కార్పోరేటుకు దీటుగా విద్యను అందించడం అభినందనియమని కళాశాల యాజమాన్యాన్ని సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ గుండెటి వెంకటరమణ, డైరెక్టర్ వెంగల హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## .అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ వద్ద అగ్ని మాపక సిబ్బంది అగ్ని ప్రమాదాల పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ మేరకు అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మంటలను అర్పడము, సిలిండర్ పేలే సమయంలో ముందస్తు చర్యలు తీసుకోవడం లాంటి విషయాలపై ప్రజలకు పూర్తి స్థాయిలోఅవగాహన కల్పిస్తూ ప్రదర్శించారు. ఏమైనా ప్రమాదాలు జరిగితే వెంటనే సమాచారాన్ని అందించాలని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

## బతుకమ్మలతో సమ్మేళనానికి తరలిన కౌన్సిలర్ కల్లూరి పద్మజ

*కోదాడ రూరల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త*

కోదాడ పట్టణంలో ఆదివారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి 16వ వార్డు కౌన్సిలర్ కల్లూరి పద్మజ ఆధ్వర్యంలో బతుకమ్మలను ఎత్తుకుని మహిళలు, బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. భారీగా తరలివచ్చిన కార్యకర్తలు ద్విచక్రవాహనంతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కాగా కౌన్సిలర్ కల్లూరి పద్మజ అంతకు ముందు ర్యాలీని జెండా ఏపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక రు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఆత్మీయ సమ్మేళనంతో కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వచ్చిందని ఇదే ఉత్సాహంతో రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపునకకు అహర్నిశలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈదుల కృష్ణయ్య, బుడిగం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశపరిక్ష హల్‌టికెట్లు విడుదల

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతి ప్రవేశ పరీక్షకు సంబందించిన హాల్‌టికెట్లను విడుదల చేశారని ప్రిన్సిపాల్ పి. మంగతాయరు తెలిపారు. ఈ నెల 29 న ప్రవేశ పరీక్షను నిర్వహించి నున్నట్లు తెలిపారు. విద్యార్థులకుఆన్‌లైన్‌లో హల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అసౌకర్యం కలిగిన తగిన సమాచారంతో విద్యాలయం పనివేళలో సంప్రదించి మరింత సమాచారాన్ని పొందవచ్చని అన్నారు.

## విద్యుత్ సిబ్బంది జాగ్రత్తతో వ్యవహరించాలి

**- ఎంపిపి చిలుక రవీందర్**

చొప్పదండి ప్రభాతవార్త:

విద్యుత్ సిబ్బంది పనిచేసే సమయంలో పలు జాగ్రత్తలను తప్పకుండా తీసుకోవాలని ఎంపిపి చిలుక రవీందర్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో విద్యుత్ శాఖ సిబ్బంది సొల్లెటి సాయిప్రసన్నకుమార్ విద్యుత్‌షాక్‌తో మృతిచెందగా ఆయన మృతిపట్ల శ్రద్ధాంజలి ఘటిస్తూ మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన భద్రత సన్నహాక సమావేశంలో మాట్లాడారు. ఇటీవల విద్యుత్ లైన్‌మెన్ల నిర్లక్ష్యంతో నిండు ప్రాణాలు పోతున్నాయని ఆవేదన చెందారు. విద్యుత్ సమస్య సమాచారం అందిన వెంటనే తగిన జాగ్రతలతో ఎలక్ట్రిక్ లైన్‌లో మొత్తం విద్యుత్ సరఫరా బందు చెసినట్లుగా నిర్ధారణ అయిన తర్వాతనే స్థంబం ఎక్కి పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ స్వరూపరెడ్డి, ఎంపిఓ రాజగోపాల్, చొప్పదండి ఎఇ భూమయ్య, ఆర్నకొండ ఎఇ ఒంకార్, పలువురు మండలంలో పనిచేసే విద్యుత్ సిబ్బందిప పాల్గోన్నారు.

## డి-87 కాలువకు నీటి విడుదల

చొప్పదండి ప్రభాతవార్త:

పట్టణంలోని డి-87, డి-88 కాలువలకు నీటిని విడుదల చేయాలని పలువురు రైతులు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను కలవడంతో ఆయన స్పందించారు. వెంటనే ఎస్ఆర్ఎస్‌పి డిఇతో ఫోన్‌లో మాట్లాడి రైతుల పంట పోలాలు చేతికోచ్చే దశలో ఉన్నాయని తక్షణమే నీటి విడుదల చేయాలని ఆదే శించారు. ఈ సందర్భంగా నీటి విడుదల చేయనున్నట్లు డిఇ తెలిపారు. రైతులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో రైతులు కాట్నపల్లి రాజేశ్వర్ రెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, కల్లెం మురళి, దాడిఅనిల్, గుర్రం మల్లారెడ్డి, కాట్నపల్లి రాఘవరెడ్డి, మారు వెంకట ్రెడ్డి, కల్లెం శ్రీనివాస్ రెడ్డి, గుర్రం నందిరెడ్డి, కొత్త గంగారెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ కానుకల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.

రంజాన్ పండుగ సందర్భంగా ముత్తారం మండలంలోని ముస్లిం సోదరులకు నేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 11గంటలకు ప్రభుత్వం ద్వారా వచ్చిన నూతన బట్టలను పంపిణీ చేయడం జరుగుతుందని తహశీల్దార్ కె.వరంధన్ ఒక ప్రకటనలో తెలిపారు. సకాలంలో హాజరు కావాలని ఈ సందర్భంగా తహశీల్దార్ కోరారు.

## బిఎల్‌వి పరీక్షకు 412 మంది విద్యార్థుల హాజరు

*నడిగూడెం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త*



స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 7వ తరగతిలో ప్రవేశానికి గాను మిగిలిపోయిన సీట్ల కోసం(బిఎల్‌వి సెట్ 2023) ప్రవేశ పరీక్ష ఆదివారం నిర్వహించారు. 480 మంది విద్యార్థులను కేంద్రానికి కేటాయించగా 412 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 68 మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ సిహెచ్. ధనవిజయలక్ష్మి తెలిపారు. ఉదయం 10 గంటలకు విద్యార్థులను కేంద్రంలోకి అనుమతించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు కల్పించారు. ఉదయం 11 గంటల నుండి మద్యాహ్నం 1 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించారు. పరీక్షా కేంద్రాన్ని నల్లగొండ రీజియన్ సమన్వయ అధికారిణి(ఆర్‌సీవో) హెచ్. అరుణకుమారి తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. పరీక్ష నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిపార్టుమెంటల్ ఆఫీసర్ సైదులు, వైస్ ప్రిన్సిపాల్ రవికృష్ణ, ఉపాధ్యాయులు రజిని, సిహెచ్. నాగరాజు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి ఐదులక్షలు నిధులు మంజూరు

చొప్పదండి ప్రభాతవార్త:




చొప్పదండి పట్టణంలోని కుడిచెరువు కట్ట నుండి గుమ్లాపూర్ వెళ్లే పాత దారికి ఐదు లక్షల నిధులను చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌మంజూరు చేశారు. సుమారు 2 కి.మీ.ల వరకు మొరం పోయ డానికి ఈ నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. దీనితో అటువైపు ఉన్న రైతుల సమస్య తీరనుందని రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు కాట్నపల్లి రాజేశ్వర్ రెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, కల్లెం మురళి, దాడిఅనిల్, గుర్రం మల్లారెడ్డి, కాట్నపల్లి రాఘవరెడ్డి, మారు వెంకట్‌రెడ్డి, కల్లెం శ్రీనివాస్ రెడ్డి, గుర్రం నందిరెడ్డి, కొత్త గంగారెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## రుక్మాపూర్‌లో ఇఫ్తార్ విందు


చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని మజీద్‌లో పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందును అందించారు. ఈ మేరకు బిజేపి కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యాక్షులు దొంతిసారపు సంపత్‌ఆద్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ముస్లీంలు సోదరభావంతో ఉండాలని అన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా : పిల్లి రామరాజు

*తిప్పర్తి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:*



నియోజకవర్గంలో ఏ ఒక్కరికి ఆపద వచ్చినా తన వంతు సహకారం ఉంటుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ అన్నారు. ఆదివారం తిప్పర్తి మండలం మామిడాల గ్రామానికి చెందిన కొదడల లింగమ్మ అనారోగ్య సమస్యలతో మరణించారు. వారి పార్తివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు రూ. 10వేలు ఆర్థిక సహాయం అందించి వారికి ఎటువంటి సహాయం కావాలన్నా భవిష్యత్తులో చేస్తా అని హామీ ఇచ్చారు. అదే విధంగా మండలంలోని పజ్జూరు గ్రామంలో నీలకంత అంజమ్మ ఇటీవల అనారోగ్యంతో చనిపోవడంతో దశదినకర్మ సందర్భంగా ఆయన పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆ కుటుంబానికి తన వంతు సహాయంగా రూ. 10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాట జంతిక సాయిలు, వార్డు మెంబర్ కర్ణాకర్, సురా వెంకన్న, లడ్డు లింగయ్య, ఏర్కల లింగయ్య, చెరకు చంద్రు, సిర్సు భిక్షం, శంకర్, వెంకటేశం, కుమ్మరి ఏలీయా, నాని, కందుల రాంబాబు, డా. ఏళ్లేష్, నంద్యాల సందీప్, ఆవుల జానయ్య, వెంకన్న, నీలకంతం, అయోద్య, సిరికొండ రవి, బిక్షం మరియు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## నూతన పీఆర్సీ అమలుకై కమిటీ ఏర్పాటు చేయాలి

### ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భూమయ్య

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



నూతన పీఆర్సీ అమలుకై కమిటీ ఏర్పాటు చేయాలని ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రాజోజి భూమయ్య ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం జిల్లా కేంద్రంలో ఎస్టీయూ భవన్లో జిల్లా అధ్యక్షులు బైరం హరికిరణ్ అధ్యక్షతన ఎస్టీయూ జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రాజోజి భూమయ్య మాట్లాడుతూ పాత పిఆర్సీ గడువు ఈ ఏడాది జూన్‌తో ముగియనుంది అని,జూలై 1 నుంచి కొత్త పిఆర్సీ అమలుకు నేటికి కమిటీ నియమించకపోవడం సరికాదన్నారు.ఉపాధ్యాయులకు రావాల్సిన 33 నెలల ఏరియర్స్ నేటికీ అందించకపోవడం,నెల నెలా జీతం కోసం ప్రతినెలా 15 తారీఖు వరకు ఎదురు చూడడం దారుణమన్నారు.వెంటనే సీపీయస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పథకం పునరుద్దరణకు చర్యలు తీసుకొని ఉద్యోగ ఫ్రెండ్లీ ప్రభుత్వం అని నిరూపించుకోవాలని కోరారు.వేసవి సెలవుల్లోనే పదోన్నతులు,బదిలీల ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రేడ్-2 పండితులు పిఈటీలు పదోన్నతులకు న్యాయపరమైన చిక్కులు తొలగించేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు.ఎస్‌జిటిలకు ప్రధాన ఉపాధ్యాయులుగా పదోన్నతులు కల్పిస్తామని చెప్పిన హామీలను పరిష్కరించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్,జిల్లా ఆర్థిక కార్యదర్శి మేకల ప్రవీణ్,వివిధ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాలేపు శివరామకృష్ణ,గుండెల నరేష్,బండి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తూ గోదావరినదిలో మునిగి బాలుడి మృతి

*ధర్మపురి, ప్రభాతవార్త :*



గోదావరి స్నానానికి కుటుంబ సభ్యులతో వచ్చిన ఓ బాలుడు ప్రమాదవశాత్తూ నదిలో మునిగి మరణించిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం ఆముదాపూర్ గ్రామానికి చెందిన చెన్నూరి కార్తీక్ తన తల్లితో కలిసి ధర్మపురి క్షేత్రానికి వచ్చాడు. గోదావరిలో స్నానం చేస్తూ లోతు ప్రాంతానికి వెళ్లడంతో ప్రమాదవశాత్తూ నదిలో మునిగి మరణించాడు. పోలీసులు మృతదేహాన్ని బయటకు తీయించి మృతుని తల్లి గంగామణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చందుర్తిలో ఉచిత వైద్య శిబిరం

*చందుర్తి, ప్రభాతవార్త :*

చందుర్తి మండల కేంద్రంలో సిరిసిల్లకు చెందిన శిరీష హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్యులు శిరీష ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉచిత పరీక్ష నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, నాయకులు పులి సత్యంగౌడ్, పొంచెట్టి శంకర్, హన్మయ్యచారి, డాక్టర్ రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానం రద్దు టిఎస్ సిపిఎస్ఇయు ఆధ్వర్యంలో నిరసన

### అంబేద్కర్ విగ్రహానికి వినతి

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టిఎస్ సిపిఎస్ ఇయు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో నిరసన చేశారు.ఈ సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యా యులు జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్ నుంచి తహశీల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి,అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ఉద్యోగ సంఘ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల సామాజిక భద్రత పాత పెన్షన్ అమలు చేయాలని అన్నారు.

**అంబేద్కర్‌ను వేడుకున్న ఉద్యోగులు....**

దూరదృష్టితో మీరు రచించిన భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 309 ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్లు రాష్ట్ర పరిధిలోనే ఉండాలి కానీ దీన్ని కాలరాస్తు ఉద్యోగి సామాజిక భద్రత పిఎఫ్ఆర్డిఏ చట్టం ద్వారా షేర్ మార్కెట్ పాలు అవుతోంది.సీపియర్ విధానం ఆర్టికల్ 14కు విరుద్ధం ఒకే స్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగులకు సమాన సామాజిక భద్రత లేక పోవడం, వాటి ప్రభుత్వాలు తెచ్చిన పిఈఆర్డిఏ చట్టంను రద్దు చేసేలా,మాకు సామాజిక భద్రతను,పెన్షన్ లేకుండా చేస్తున్న కంట్రి బ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేసి,మా రాష్ట్ర ప్రభుత్వం మాకు పాత పెన్షన్ అమలు జరిపేలా ప్రభుత్వాల యొక్క మనస్సు మార్చి మా యొక్క ఆకాంక్షను నెరవేర్చాలని అంబేద్కర్‌ను వేడు కున్నారు. ఉపాధ్యాయులకు టిఎస్టీవో నాయకులు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఎస్ సిపిఎస్ ఇయు రాష్ట్ర ఉపాధ్యాక్షుడు మ్యాన పవన్‌కుమార్,జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గంగాధరి మహేష్,నర్ర సతీష్,జిల్లా నాయకులు మహేష్‌గౌడ్,బోగ శ్రీనివాస్,జి.గణేష్,అల్లే రాజేంధ ర్,అరికె రవికుమార్, బి.ఆంజనేయులు, గాదె వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుడి విరాళం - దేవాలయ నిర్మాణం

### రూ.5 లక్షల వ్యయంతో కాళభైరవుడి ఆలయ నిర్మాణం కొద్దిరోజుల్లో ప్రారంభం

*ధర్మపురి, ప్రభాతవార్త :*

ధర్మపురి పుణ్యక్షేత్రంలోని ఇసుస్తంభం సమీపాన కాళభైరవుడి విగ్రహం ఉండగా మంచిర్యాలలో స్థిరపడిన ధర్మపురికి చెందిన ఓ పిల్లల వైద్యుడి విరాళం రూ.5 లక్షలతో నూతన దేవాలయం నిర్మించగా కాళభైరవుడికి ఆదరణ లభించి నట్లయింది. వివరాలు ఇలా ఉన్నాయి.. స్థానిక ఇసుక స్తంభం సమీపాన మంటపం పక్కన దశాబ్దాల కాలం నుండి కాళభైరవుడి విగ్రహం ఉన్నప్పటికీ ఆదరణ లేకపోవడంతో స్థానిక భక్తులకు సైతం చాలామందికి కాళభైరవుడి విగ్రహం ఉన్న విషయం తెలియకుండా పోయింది. కాగా కాళభైరవుడికి ఆదరణ తీసుకు రావాలనే ఉద్దేశ్యంతో స్థానిక లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న భక్తుల సాయాన్ని కోరాలనుకున్నాడు. మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను రామన్న సంప్రదించగా మంత్రి సూచనల మేరకు దేవాలయ నిర్మాణం కోసం విరాళాల సేకరించడం కోసం ముందుకు వెళ్లారు. కాగా ధర్మపురికి చెందిన గోలి పూర్ణచందర్ పిల్లల వైద్య నిపుణులుగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో స్థిరపడ్డారు. గత పదిహేను సంవత్సరాల నుండి శ్రీహర్షిత్ ఆసుపత్రి పేరుతో గత పదిహేను సంవత్సరాల నుండి వైద్య సేవలు అందిస్తున్నారు. విరాళాల సేకరణలో భాగంగా గత రెండు నెలల క్రితం ఇందారపు రామన్న ధర్మకర్తల సభ్యులతో కలిసి సదరు వైద్యుడు పూర్ణచందర్‌ను సంప్రదించి కాళభైరవుడి దేవాలయ నిర్మాణం గురించి వివరించి వీలైతే కొంతసాయం అందించాలని కోరారు. సుమారు 5 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యుడికి వివరించారు. దాంతో వైద్యుడు పూర్ణచందర్ మంచిర్యాలలో వైద్యుడిగా మంచి గుర్తింపు లభించగా తరచుగా కొందరు పేదలకు సాయం చేస్తుంటారు. స్వంత ఊరికి ఏదైనా మంచి చేయాలనే ఉద్దేశ్యంతో తన తండ్రి గోలి రాంకిషన్ సూచనలతో దేవాలయానికి అయ్యే మొత్తం ఖర్చును తానే భరిస్తానని హామీ ఇచ్చారు. వైద్యుడి విరాళంతో రామన్న గత రెండు నెలల క్రితం పనులు ప్రారంభించగా, కొద్దిరోజుల క్రితం దేవాలయ నిర్మాణం పూర్తయింది. దేవాలయ నిర్మాణంతో కాళభైరవుడికి ఆదరణ లభించినట్లయిందని స్థానిక భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే దేవాలయ నిర్మాణం కోసం విరాళం అందించిన వైద్యుడు పూర్ణచందర్‌తో పాటు తన భార్య శ్రీలతను స్థానికులు అభినందిస్తున్నారు. కొద్దిరోజుల్లో వైద్యుడు పూర్ణచందర్ కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా నూతన దేవాలయాన్ని ప్రారంభిస్తారని దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న తెలిపారు.






## నూతన పీఆర్సీ అమలుకై కమిటీ ఏర్పాటు చేయాలి

### ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భూమయ్య

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



నూతన పిఆర్సీ అమలుకై కమిటీ ఏర్పాటు చేయాలని ఎస్టీయూ రాష్ట్ర అసోసి యేట్ అధ్యక్షుడు రాజోజి భూమ య్య ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం జిల్లా కేంద్రంలో ఎస్టీయూ భవన్లో జిల్లా అధ్యక్షులు బైరం హరికిరణ్ అధ్యక్షతన ఎస్టీయూ జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రాజోజి భూమయ్య మాట్లాడుతూ పాత పిఆర్సీ గడువు ఈ ఏడాది జూన్‌తో ముగియనుంది అని,జూలై 1 నుంచి కొత్త పిఆర్సీ అమలుకు నేటికి కమిటీ నియమించకపోవడం సరికాదన్నారు. ఉపాధ్యాయులకు రావాల్సిన 33 నెలల ఏరియర్స్ నేటికీ అందించకపోవడం,నెల నెలా జీతం కోసం ప్రతినెలా 15 తారీఖు వరకు ఎదురు చూడడం దారుణమన్నారు.వెంటనే సీపీయస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పథకం పునరుద్దరణకు చర్యలు తీసుకొని ఉద్యోగ ఫ్రెండ్లీ ప్రభుత్వం అని నిరూపించుకోవాలని కోరారు.గ్రేడ్-2 పండితులు పిఈటీలు పదోన్నతులకు న్యాయపరమైన చిక్కులు తొలగించేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు.ఎస్‌జిటిలకు ప్రధాన ఉపాధ్యాయులుగా పదోన్నతులు కల్పిస్తామని చెప్పిన హామీలను పరిష్కరించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్,జిల్లా ఆర్థిక కార్యదర్శి మేకల ప్రవీణ్,వివిధ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాలేపు శివరామకృష్ణ,గుండెల నరేష్,బండి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.


## యువత క్రీడలపై దృష్టిసారించాలి

### - ఎస్ఐ రమేష్

*చందుర్తి, ప్రభాతవార్త :*



గ్రామీణ యువత క్రీడలపై దృష్టిసారించాలని చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ అన్నారు. చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో యునైటెడ్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను విశాఖ స్టీల్ మేనేజర్ జేపీ రావు, గ్రామ సర్పంచి చిలుక అంజిబాబుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలన్నారు. గ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం పట్ల సర్పంచ్ అంజిబాబును ఎస్ఐ అభినందించారు. ఈ క్రీడల్లో 40 జట్లు పాల్గొన్నాయి. మొదటిరోజు మూడపల్లి-మర్రిపల్లి జట్లు తలపడ్డాయి. క్రీడల్లో గెలుపొందిన మొదటి జట్టుకు 40 వేలు, ద్వితీయ జట్టుకు 20 వేలు బహుమతులు ప్రదానం చేస్తామని సర్పంచ్ అంజిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, నాయకులు బైరగోని రమేష్, వట్టిమల్ల రవి, మల్లారెడ్డి, నీరటి శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నిరసన

## -అంబేద్కర్ విగ్రహానికి వినతి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన నూతన పెన్షన్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానంను అమలు చేయాలని టిఎస్‌సిపిఎస్ ఈయు ఆధ్వర్యంలో ఆదివారం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు జిల్లా కేంద్రంలోని పాత హైస్కూల్‌లో ఆదివారం సమావేశమై ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం వరకు వెళ్లి భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సి,ఎస్టి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాజు మాట్లాడుతూ అంబేద్కర్ దూరదృష్టితో రచించిన భారత రాజ్యాంగంలోని 309ద్వారా




రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్‌లు రాష్ట్ర పరిధిలోనే ఉండాలని ఉంది కానీ దీన్ని కాలరాసూ ఉద్యోగి సామాజిక భద్రత కోసం పిఎఫ్‌ఆర్డీఎ చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం షేర్ మార్కెట్ పాలు చేస్తుందని, సిపిఎస్ విధానం ఆర్టికల్ 14కు విరుద్ధమని, ఒకే స్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగులందరకు సమాన సామాజిక భద్రత లేక పోవడం కేంద్ర ప్రభుత్వం తెచ్చిన పిఎఫ్ఆర్డీఎ చట్టంను రద్దు చేయాలనిసామాజిక భద్రతను కల్పించాలని, పెన్షన్ లేకుండా చేస్తున్న కంట్రిబ్యూటి పెన్షన్ స్కీంను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పాత పెన్షన్ పద్ధతి అమలు పరిచేలా రాష్ట్ర ప్రభుత్వంకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నీలేటి ఎల్లయ్య, గోవింద్ నాయక్, గణేష్, స్కైలాబ్ రమేష్ నాయక్, రాజు,పాల్గొన్నారు.

# మాజీ పిసిసి అధ్యక్షుడు లక్ష్మయ్యతో జువ్వాడి సోదరుల భేటీ

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు నివాసంలో మాజీ పిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్యతో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, జువ్వాడి నర్సింగరావు,



నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, నిజామబాద్ అర్బన్ కాంగ్రెస్ ఇంచార్జి తాహెర్ భాయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావులు ఆదివారం సమావేశమయ్యారు. మాజీ పిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడాలని కాంగ్రెస్‌కి రాష్ట్రంలో సానుకూల పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కోరుట్ల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్‌రెడ్డి, మెట్‌పల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్, ఇబ్రహీంపట్నం మండలాధ్యక్షుడు గూడ శ్రీకాంత్‌రెడ్డి, యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, మండలా ఉపాధ్యక్షుడు ఇల్లెందుల రాజు, కంఠ సురేష్, మెట్‌పల్లి యూత్ అధ్యక్షుడు జెట్టి లింగం, నాయకులు సత్యనారాయణ, రంజిత్, భూమేష్, వాసం అజయ్, ఆశోక్, శ్రీధర్, నిఖిల్, కైలాష్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సాయిబాబా ఆలయ 12వ వార్షికోత్సవ వేడుకలు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని సాయిబాబా ఆలయం 12వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి ఆధ్వర్యంలో వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షుడు మహాజన్ నర్సింలు, దొంతుల రాజ్‌కుమార్, చుక్కయ్య, గణేష్, గోవర్ధన్, రాజేశ్వర్‌గౌడ్, రఘుపతిరెడ్డి, దయాకర్, నాగేశ్వర్‌రావు, భక్తులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ చైర్మన్ పరామర్శ

ముత్తారం/కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన తోడేటి పర్వతాలు ఇటీవల మృతి చెందగా, ఆయన దశ దిన కర్మను ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పిఎసిఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి పాల్గొని మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట తిరుపతి, మల్హర్ మండల యాదవ సంఘం అధ్యక్షులు బొంతల రాజు, నరేష్ తదితరులున్నారు.

# చలివేంద్రంను ప్రారంభించిన టిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని వాసవి మాతా ఆలయం పక్కన నూతనంగా ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు, ఎమ్మెల్యే తనయుడు డా.కల్వకుంట్ల సంజయ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. సంజయ్ మాట్లాడుతూ చలివేంద్ర ఏర్పాటు మంచి కార్యక్రమమని మార్కెట్‌కు వచ్చే వారికి, కొనుగోలు దారులకు, అమ్మకందారులకు వేసవి దృష్ట్యా మంచి నీటి సౌకర్యం లభిస్తుందన్నారు. ఈ వేసవిలో దాహం తీర్చడం ఎంతో మంచి పని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మంత్రి అంజయ్య, మున్సిపల్ వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్ జక్కని సుజాత కుందన్, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కోట సుమన్, దొంతుల లక్ష్మీనారాయణ, ముక్క శ్రీనివాస్, ఆశోక్, రాగ రమణయ్య, తిరుపతి, జగదీశ్వర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత యాదవ సంఘం ఖమ్మంపల్లి కమిటీ ఎన్నిక

ముత్తారం, ప్రభాతవార్త.



అఖిల భారత యాదవ సంఘం మండల అధ్యక్షులు కాసు తిరుపతి యాదవ్, యూత్ అధ్య క్షులు చెలుకల యుగేంధర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ శాఖ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వేల్పుల శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా జాగిరి సమ్మయ్య, ఉపాధ్యక్షులు మాయ రాములు, కోశాధికారిగా గొర్రె సమ్మయ్య, యూత్ అధ్యక్షులుగా జంగం కుమార్, ప్రధాన కార్యదర్శిగా గొర్రె రాకేష్, ఉపాధ్యక్షులుగా మాయ వంశీ, కోశాధికారిగా వేల్పుల అనిల్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తిరుపతి యాదవ్ మాట్లాడుతూ యాదవులు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో ఎదగాలని, యాదవుల అభివృద్ధికి ఒకరికొకరు సహకరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు గంగుల రాయలింగు, మాజీ మండల అధ్యక్షులు మారేడుగొండ రాజయ్య, ప్రధాన కార్యదర్శి సింగనవేన సదయ్య తదితరులున్నారు.

# ఎమ్మార్పిఎస్ మల్లాపూర్ మండల కన్వీనర్‌గా సురేష్

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండల ఎమ్మార్పిఎస్ కన్వీనర్‌గా మండలంలోని రత్నాపూర్‌కు చెందిన దోనుపాల్ సురేష్, మండల ఉపాధ్యక్షుడిగా ఆకుల గంగాధర(నడికుడ)లను నియమిస్తూ రాష్ట్ర సీనియర్ నాయకుడు మూట్ల బుచ్చయ్య ఆదివారం నియమక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమకమైన సురేష్ మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ మాదిగ సంఘ నాయకులు పట్నం రమేష్, పట్నం మహేష్, లింగమూర్తి, సుద్దపల్లి మహేష్, గోపి, మల్లయ్య, సతీష్, గంగమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదానికి గుర్తె గాయపడిన కాంగ్రెస్ కార్యకర్త

## -పరామర్శించిన టిపిసిసి డెలిగేట్ సుజిత్‌రావు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని వి.వి.రావుపేటకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త దాస్ ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై గాయపడి కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇట్టి విషయం తెలుసుకున్న టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు ఆదివారం కరీంనగర్‌లోని ఆసుపత్రికి వెళ్లి గాయపడిన కార్యకర్తను పరామర్శించి డైద్యులను ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చారు. కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, తదితరులున్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం గ్రామానికి చెందిన మబ్బు పద్మకు లక్ష రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు అయ్యింది. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా ఆమె సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా ఈ చెక్ మంజూరు అయ్యింది. ఈ మేరకు మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాలతో ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ పద్మ భర్త సమ్మయ్యకు ఆదివారం చెక్ అందజేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గాదం శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు అనుము సమ్మయ్య, సీనియర్ నాయకులు అలగం సంపత్, గ్రామ యూత్ ఉపాధ్యక్షులు అనుము లక్ష్మణ్, ముత్తారం మండల సోషల్ మీడియా ఇన్‌ఛార్జి కోల విజయ్, గ్రామ ప్రజలు బాలసాని రఘుపతి, రాపెల్లి కుమార్, బండి శంకర్, కాట్ల దేవేందర్, మబ్బు తిరుపతి తదితరులున్నారు.



# రైతు బీమా ప్రొసిడింగ్ పంపిణీ చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే



పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి నియోజక వర్గంలోని కాసులపల్లి గ్రామానికి చెందిన కొమ్ము అంజి ఇటీవల మృతి చెందారు. వారి అక్కడ కొమ్ము శారద రైతు బీమా ప్రొసిడింగ్‌ను పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆదివారం 5లక్షల రూపాయల చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు దేశానికే గర్వకారణంగా ఉన్నాయని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు బంధు, కల్యాణ లక్ష్మి, అమ్మ ఒడి, కంటి వెలుగు, లాంటి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు సిఎం కెసిఆర్ ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బండారి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మార్క లక్ష్మణ్, రైతు సమితి మండల అధ్యక్షుడు అనంత రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు కొయ్యడ విక్రం, బిసి సెల్ అధ్యక్షుడు ధర్మపురి, సర్పంచ్ దాసరి పద్మ, బరిగెల ప్రభాకర్, శేఖర్, రాజీరు, శ్రీనివాస్, ప్రశాంత్, మల్లేష్, సాగర్, గ్రామ పాలక వర్గం, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

# ముస్లిం మైనార్టీలకు బిఆర్ఎస్ సర్కారులో పెద్దపీట

**- ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**





పెద్దపల్లి, ప్రభాతవార్త. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తరువాత ముస్లిం మైనారిటీలకు పెద్దపీట వేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదేనని, రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని, ముస్లింలు నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేస్తారని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కొనియాడారు. రాష్ట్ర ఏర్పాటు తరువాత ముస్లిం మైనారిటీలకు గుర్తింపు ఇచ్చి వారు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే రంజాన్ పండుగకు దావతే ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తోందని, అంతేగాకుండా మౌజం ఇమామ్‌లకు నెల నెల వేతనాలు చెల్లిస్తున్న చరిత్ర సిఎం కెసిఆర్‌కే దక్కిందని అన్నారు. గతంలో ముస్లిం మైనార్టీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులు ఏనాడు ముస్లిం మైనారిటీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని ఆయన గుర్తు చేశారు. కేవలం మాయ మాటలతో మోసం చేశారే తప్పా ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఏటా ఒక్క ముస్లిం మైనారిటీలనే కాకుండా అన్ని వర్గాల ప్రజలు జరుపుకునే పండుగలను గౌరవించి ప్రాధాన్యత ఇస్తోందని ఆయన వివరించారు. నెల రోజుల పాటు ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే రంజాన్ మాస ప్రార్థనలు సిఎం కెసిఆర్‌కు ఆశీర్వాదంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు శ్రీధర్, బెక్కం ప్రశాంత్, కొయ్యడ సతీష్ తదితరులున్నారు.

# ప్రాణపాయ స్థితిలో ఉన్న వ్యక్తి.... తెరచుకోని రైల్వే గేటు

ఓదెల, ప్రభాత వార్త: ఓదెల మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన వ్యక్తి కాల్వ శ్రీరాంపూర్ శివారులో గుర్తు తెలియని క్రిమిసంహారక మందు తాగి ప్రాణపాయస్థితిలో ఉండగా స్థానికులు గుర్తించి కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్స్ సహాయంతో కరీంనగర్ హస్పటల్‌కు తరలించారు. పేషేంట్ తోని అంబులెన్స్ కొలనూర్ రైల్వే గేటు వద్దకు రాగానే సుమారు ఒక గంట సమయం వేచి చూడవలసి వచ్చింది. మూడు రైళ్ళు వెళ్ళేదాకా గేటు ఎంతకు తెరచుకోలేదు. దాని ద్వారా అంబులెన్స్‌లో ఉన్న వైద్యులు పేషేంట్‌కు ఏమన్నా ఆపద వస్తుందో ఏమో అని అయోమయానికి గురయ్యారు. రైల్వే గేటు తెరవగానే అంబులెన్స్ వెళ్ళింది. పేషేంట్ బాగోగులు తెలియాల్సి ఉంది. కొలనూర్ గ్రామ ప్రజలు ఇలా రైల్వే గేటు పడడం వలన చాలా మంది ప్రథమ చికిత్స కోసం సుల్తానాబాద్, కరీంనగర్ ఆసుపత్రులకు బయలుదేరే వ్యక్తులు చాలా మంది ప్రమాదానికి గురయ్యే ప్రమాదం ఉంది. కావున తక్షణమే కొలనూర్‌లో రైల్వే పై ఓవర్ బ్రిడ్జీ తక్షణమే నిర్మించాలని ప్రజా ప్రతినిధులను, రైల్వే అధికారులను స్థానికులు కోరారు.



# అంబేద్కర్ కలల సాకారానికి ఆర్ఎస్ఎస్ కృషి

**- అంబేద్కర్ జయంతి వారోత్సవాలలో భాగంగా ఆర్ఎస్ఎస్ రూట్ మార్చ్**





సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త అంబేద్కర్ కలల కన్న సమరసతా సమాజం కోసం ఆర్ఎస్ఎస్ కృషి చేస్తోందని ఆర్ఎస్ఎస్ ప్రాంత సహకార్యవాహ ఉప్పలంచ మల్లికార్జున్ అన్నారు. అంబ్కేదర్ జయంతి వారోత్స వాలలో భాగంగా ఆదివారం సాయంత్రం రాష్ట్రీయ స్వయం సేవకులు సంఘ్ (ఆర్ఎస్ఎస్) సిరిసిల్ల శాఖ అధ్వర్యంలో అంబ్కేదర్,పాతబస్టాండ్, ప్రాంతలలో పథ సంచలన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య వక్తగా మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశం అత్యంత ప్రాచిన సాంస్కృతిక వారసత్వం కల్గిన దేశం అని అనేక మంది మహాపురుషులు జన్మించారని తెలిపారు.ఆది శంకరులు,రామానుజులు, బసవేశ్వరుని వంటి మహనీయిలు సమానత్వం కోసం జాతి ఏకత్మత కోసం కృషి చేశారని వివరించారు.అంబ్కేదర్ తమ కార్యాచరణ చేపట్టారని అన్నారు. హిందు సమాజాన్ని ప్రేమిస్తు సమాజ లోపాల్ని సవరించేందుకు అంబేద్కర్ తమ కార్యాచరణ చేపట్టారని అన్నారు.హిందు సమాజాన్ని ప్రేమిస్తూ సమాజ లోపాల్ని సవరించేందుకు అంబేద్కర్ ఉద్యమించినట్లు అన్నారు. స్వేచ్ఛ సమానత్వం గురించి ఆలోచించిన గోప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఆఖండంగా ఉంచడానికి దోహదం చేసే అనేక సూచనలు చేసిన అంబేద్కర్ అందుకే దేశం మొత్తం గోప్ప నాయకుడిని జయంతిని ఘనంగా జరుపుకుంటుందని అయన బోధనలను గుర్తు చేసుకుంటుందన్నారు.భారతదేశ అభివృద్ధికి అంబేద్కర్ చేసిన అపురూపమైన కృషిని ప్రతి ఒక్కరూ గౌరవించు కోవాల న్నారు. ఆర్ఎస్ఎస్‌తో అంబేద్కర్ సత్సం బందాలు కలిగి ఉన్నారని వివరించారు.1939 సంవత్సరంలో ఆర్ఎస్ఎస్ సంస్థాపకులు డాక్టర్‌తో కలిసి శిక్షణ శిభిరంలో అంబేద్కర్ పాల్గొన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మహనీయ జిల్లా సంఘ్ చాలక్ రమణాచారి, సహసంఘ్ చాలక్ సత్యనారయణ, నాగరాజు, బాలరాజు, దేవేంద్ర,భూమయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# ఇఫ్తార్ విందులో పాల్గొన్న జీవిఆర్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి

మానకొండూరు, ప్రభాత వార్త:



మానకొండూరు మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఇఫ్తార్ విందులో బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జీవి రామకృష్ణ రావు, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామ ఉప సర్పంచ్ నెల్లి మురళి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శాతరాజు యాదగిరి, నెల్లి శంకర్, వార్డు మెంబర్ బోడ రాజశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

# రైలు కింద పడి వృద్ధుడి మృతి

జమ్మికుంట, ప్రభాత వార్త:



నరాల రాజయ్య (70) అనే బుద్ధుడు రైలు కిందపడి మృతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి తెలిపారు. మృతుడు రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి జమ్మికుంట పట్టణంలోని పద్మశాలివాడకు చెందిన వారు కాగా సుమారు ఒక సంవత్సరం నుండి కడుపు నొప్పితో బాధపడుతూ బాధ భరించలేక రెండు వారాల క్రితం క్రిమిసంహారక మందు సేవించగా జమ్మికుంట ప్రైవేటు హస్పటల్ కి తీసుకెళ్ళి బ్రతికించారు. ఆదివారం ఇంటి నుండి వెళ్ళి జమ్మికుంట రైల్వే స్టేషన్ కి దగ్గరలో ఏదో రైలు బండి కింద పడి ఆత్మహత్య చేసుకుని చనిపోయినాడని మృతుని భార్య ప్రమీల దరఖాస్తు ఇచ్చింది. చనిపోయిన వ్యక్తికి భార్య ఇద్దరు కూతుర్లు ఒక కొడుకు, రామగుండం రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ తిరుపతి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వరి కల్లాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలం

గంభీరావుపేట, ప్రభాతవార్త : తొమ్మిదేళ్ల ప్రభుత్వ హయాంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఆరబెట్టడానికి మార్కెట్ కమిటీ స్థాయిలో కల్లాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండల బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడె రమేష్ ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఒక ప్రకటన విడుదల చేశారు. అకాల వర్షాలతో రైతులు నష్టపోతున్నారని కోసిన వరి ధాన్యం ఆరబెట్టడానికి సరైన సౌకర్యం లేనందున కల్లాల వద్ద గల రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టి రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్తున్నారని తెలిపారు. ఇట్టి అసౌకర్యాన్ని గమనించి రోడ్లపై వెళ్లే వాహనదారులు రైతులకు సహకరించాలని కోరారు. ప్రతి కొనుగోలు సెంటర్ దగ్గర పోలీసులు హోర్డింగ్ ఏర్పాటు చేసి రైతులకు సహకరించాలని అన్నారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఆరుగాలం శ్రమించి పండించిన వరిధాన్యం రైతులు ఆరబెట్టుకోలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం ఉన్నట్లు మండిపడ్డారు. రైతులు పండించిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్లేంతవరకు ప్రతిఒక్కరూ రైతులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎన్‌హెచ్ 63 బాధితులకు న్యాయం చేయాలి

హాజీపూర్, ప్రభాతవార్త నేషనల్ హైవే(ఎన్‌హెచ్)63లో భూములను రోడ్డుకి ఇరువైపుల సమానంగా సేకరించాలని, భూములు కోల్పోతున్న బాధితు లకు న్యాయం చేయాలని, లక్షె ట్టిపేటలో బైపాస్ దారి ఏర్పాటు చేయాలని, హాజీపూర్ మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ పుస్కూరి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో మహారాష్ట్రలోని నాగపూర్‌లో ఆదివారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందిస్తూ న్యాయం చేస్తామని తెలిపినట్లు బాధితులు తెలిపారు.

# అల్ఫోర్స్‌లో యువ శాస్త్రవేత్తలకు ఘన సన్మానం





**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** భారతదేశం సాంకేతిక విప్లవాలకు నిలయమని, పలు ఆవిష్కరణలకు దిక్సూచి అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు స్థానిక కరీంనగర్‌లోని ఒక వేడుక మందిరంలో అల్ఫోర్ పాఠశాలలకు చెందిన వివిధ యువ శాస్త్రవేత్తలకు ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. భారతదేశంలో సాంకేతిక రంగంలో ఇతర దేశాలకంటే అగ్రగామిగా కొనసాగుతుండం శుభపరిణామమని, ఇతర దేశాలకు సైతం సాంకేతిక సహాయాన్ని అందించడం గొప్ప విషయమని గుర్తుచేస్తూ గత 10 సంవత్సరాలుగా భారతశాస్త్రవేత్తలు నిర్విరామంగా కృషి చేస్తూ నూతన ఒరవడిని సృష్టిస్తున్నారని, ఆదర్శంగా నిలపడం చాలా గొప్ప విషయమని చెప్పారు. మన దేశానికి వైభవాన్ని అందించిన సి.వి.రామన్, డాక్టర్ ఎ.పి.జె.అబ్దుల్ కలాం, ఆర్యభట్ట, జె.సి.బోస్, స్వామినాథన్ తదితరుల నుండి స్ఫూర్తి పొందుతున్నామని, వారు చేసిన ఆవిష్కరణలు చాలా చారిత్రాత్మకమైనవని కొనియాడారు. విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించటానికై, దాగివున్న ప్రతిభను వెలికితీయడానికై నిపుణులైన ఉపాధ్యాయులచే శిక్షణను ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పలు పోటీలలో జైత్రయాత్రను కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పారు. ఈ విద్య సంవత్సరంలో సుమారు 11 మంది విద్యార్థులు వివిధ స్థాయిలలో వారి ప్రతిభను చాటి జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్నారని విశేషంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముచే, అత్యుత్తమ శాస్త్రవేత్తల నుండి ప్రశంసలను పొందడం జరిగినదని చెప్పారు. అదేవిధంగా చాలా మంది విద్యార్థులకు ప్రశంస పత్రాలతో పాటు పతకాలను అందజేయడం జరిగినదని తెలుపుతూ వీరందరికి ఘన సన్మానం చేయడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. సన్మానం పొందిన వారిలో ఎం.పూజశ్రీ, కే.దేవ్‌అశీశ్, వి.సంజీతరెడ్డి, జి.లాస్యశ్రీ, ఎం.సాయి వీనిల్, డి.విష్ణుచరణ్, షర్మీల, శీజా రీఫాత్, డి.శ్రీహాష్, నజీనిన్, రొమైసా ఫాతిఆమ, ఎం.సాయిరేవంత్, ఎం.అగష్య అభినవ్, శ్రీజా రెడ్డి తదితరులు సన్మానం పొందారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొలనూర్ లో వైభవంగా సుదర్శన హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దాసరి





**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామంలో అతి పురాతనమైన శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో వేద పండితులచే శ్రీ సుదర్శన హోమం నిర్వహించారు. ఆదివారం ఆలయ వేద పండితులు ప్రతాపురం రామాచార్యుల ఆధ్వర్యంలో యజ్ఞచార్యులు మాల్లోజుల ప్రవీణ్ శర్మ నేతృత్వంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూర్ణ హారతి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాకతీయుల కాలంలో ప్రసిద్ధిగాంచిన అతి పురాతనమైన ఆలయానికి ప్రత్యేక పేరుంది. ఈ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహా యజ్ఞాలు ఎంతో ప్రాముఖ్యతతో కూడుకున్నాయని, గ్రామంలో అందరూ సుఖసంతోషాలతో కల్గి ఉంటారని అన్నారు. అనంతరం పండితులు రామాచారితో పాటు హోమానికి సహకరించిన వారిని ఎమ్మెల్యే సన్మానించారు. హోమానికి హజరై ఎమ్మెల్యేని గ్రామస్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకులు ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సింగిల్ విండో చైర్మన్ మద్దెల కమల నర్సయ్య, స్థానిక సర్పంచ్ సామ మణేమ్మ శంకర్, ఉప సర్పంచ్ పాకాల సంపత్ రెడ్డి, కలకొండ చిన్న రాజిరెడ్డి, బండారు ఐలయ్య, గ్రామశాఖ అధ్యక్షులు ఓదెల నరేందర్, సాతురి రాజేశం, రవి, రాజేశం, నాగయ్యలతో పాటు పలు ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

# రైతాంగ సంక్షేమమే సిఎం కేసీఆర్ లక్ష్యం

- రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులు పెట్టవద్దు - జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ వ్యవసాయ మార్కెట్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జగిత్యాల వారి ఆధ్వర్యంలో ఆదివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత వ్యవసాయ అనుకూల కార్యక్రమాల అమలు వల్లరైతుల జీవన విధానంలో మార్పు జరిగిందని,రైతుల మసుగులో కొందరు రాజకీయాలు చేస్తున్నారన్నారు.నేడు ముసుగు తీసి పలు పార్టీలలో చేరడం మనం చూస్తున్నామని,తెలంగాణ రాక ముందు నియోజకవర్గంలో 22 ఎకరాలలో పంట సాగు చేస్తే నేడు 59 వేల ఎకరాల్లో పంట సాగు చేస్తున్నారని,ఇతర రాష్ట్రాల నుండి కార్మికులు గ్రామాలకు వలస వచ్చి వరి నాట్లు వేస్తున్నారని అన్నారు.135 కోట్లతో రోల్లవాగు చెరువు ఆధునీకరణ తద్వారా 25 వేల ఎకరాల సాగునీరు,1 లక్షల ఎస్ఎఫ్‌టితో చల్‌గల్ మార్కెట్‌లో షెడ్ల నిర్మాణం చేయడం జరిగిందని అన్నారు.గత ప్రభుత్వాలు రైతు బజార్‌ను నిర్వీర్యం చేశాయని,నేడు బ్రహ్మాండంగా హోల్‌సెల్ మార్కెట్ నిర్వహణ,రైతుల ఆశయాల సాధన కోసం, రైతును రాజును చేయడానికే ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. జగిత్యాల నియోజకవర్గ రైతుల,ప్రజల పక్ష పాతిగా పనిచేస్తానని, నిరంతరం వ్యవసాయ అధికారులతో సమీక్ష చేసి రైతుల సమస్యల పట్ల,మొగి పురుగు వ్యాప్తి పట్ల అధికారులతో అవగాహన కార్యక్రమాలు చేపట్టామని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత,ప్యాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి,ఎఎంసి చైర్మన్ నక్కల రాధ సర్పంచ్ గంగనర్సు రాజన్న,డిసివో రామానుజచార్యులు, ప్యాక్స్ చైర్మన్ సందీఫ్ రావు,రైతుల బంధు మండల కన్వీనర్ నక్కల రవీంధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,ఎఎంసి,ప్యాక్స్ వైస్ చైర్మన్లు అసిఫ్, సురేంధర్, ప్యాక్స్, ఎఎంసి డైరెక్టర్లు గంగారాం, పోచమల్లయ్య, కంకణాల లింగం, రమేష్‌రావు, రాజేష్, ఆనంద్‌రావు, పులిషెట్టి శ్రీనివాస్, సీఈవో వేణు, ఎంపిటిసి మల్లారెడ్డి, నాయకులు నాడెం శంకర్, శేఖర్, బక్కశెట్టి ఆంజనేయులు, మెహన్ రెడ్డి,సత్యం, గంగారాం, ఆనంద్‌రావు, షకీల్, కొప్పు మహేష్, నారాయణ, గంగారెడ్డి, పుదరి శ్రీనివాస్, వెంకటేష్, తిరుపతి, సురేష్, సర్పంచులు, ఎంపిటిసిలు, ఉప సర్పంచ్లు, రైతులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# షిరిడి సాయినాథునికి వెండి కిరీటం బహూకరణ



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం ధర్మకర్త పల్లెర్ల సురేంధర్,సాయినాథునికి వెండి కిరీటం సమర్పించారు.అట్టి వెండి కిరీటానికి ప్రత్యేక పూజలు జరిపి,సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి స్నేహలత చేతుల మీదుగా స్వామివారికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో వెంటి కిరీటం దాత పల్లెర్ల సురేంధర్,శైలజ,దంపతుల వారి కుటుంబ సభ్యులు,ఆలయ నిర్వాహకులు డా.సతీష్ కుమార్,నాగుల కిషన్‌గౌడ్,మారకైలాసం,రామకిషన్‌రావు,డాక్టర్ రాజన్న,ఆలయ ప్రధాన అర్చకులు వేనయ్య,సంజయ్ పండిత్,రాజేశ్వర శర్మ,ప్రభాకర్‌శర్మ,సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ప్రశాంతం

- హాజరైన విద్యార్థులు 182, 25మంది గైర్హాజర్



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్‌లో గల మోడల్ స్కూల్లో 2023-24విద్యా సంవత్సరానికి 6నుండి 10వతరగతి వరకు సీట్ల భర్తీ కోసం ఆదివారం రోజన నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్ తెలిపారు. వీరు మాట్లాడుతూ 6నుండి 10వ తరగతి వరకు సీట్ల కొరకు నిర్వహించే ప్రవేశ పరీక్ష కోసం ఆన్‌లైన్‌లో 207 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా ఆదివారం రోజున నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 182మంది మాత్రమే హాజరయ్యారని, 25మంది విద్యార్థులు గైర్హాజర్ అయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇట్టి ప్రవేశ పరీక్ష ఫలితాలు మే నెల 24వ తేదీ రోజున వెలువడతాయని, జూన్‌లో అడ్మిషన్స్, సర్టిఫికేట్ వెరిఫికేషన్ ఉంటుందన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించండి

- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు

**వీణవంక, ప్రభాత వార్త:** ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాలని మాజీ ఎమ్మెల్యే, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట రెడ్డి అన్నారు. ఆదివారం బిజెపి హటావో... దేశ్ కు బచావో లో భాగంగాచేపట్టిన ప్రజా చైతన్య యాత్రలో వీణవంక మండలంకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి బడా పెట్టుబడి దారులకు కొమ్ముకాస్తు కర్షక, కార్మిక నోట్లో మట్టి కొడుతున్నారని, దేశంలోని ఎల్ఐసి, బ్యాంక్, బిఎస్ఎన్ఎల్ లను ప్రైవేట్ పరంచేయాలని చూస్తున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హామీలైన దళితులకు మూడు ఎకరాలు, నిరుద్యోగ భృతి , ఉద్యోగ కల్పన లాంటివి అమలు చేయలేదని, రాబోయే కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సిపిఐ ఆధ్వర్యంలో గద్దె దించడానికి ప్రజలంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి, సిరిసిల్ల కార్యదర్శి వేణు, పెద్దపల్లి కార్యదర్శి సదానందం, సిద్ధిపేట కార్యదర్శి పవన్, మండల కార్యదర్శి ఊట్ల తిరుపతితో వివిధ గ్రామాల కార్యకర్తలు, రైతులు, కార్మికులు పాల్గొన్నారు.



# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- ప్రజల బాగోగులు చూడాల్సిన భాధ్యత ప్రజాప్రతినిధులదే - జడ్పీ చైర్మన్ పుట్ట మధు



**మంథని - ప్రభాతవార్త:** యువత చెడుమార్గంలోకి వెళ్లకుండా విద్యా, వ్యాపారాలపైన దృష్టిసారించి కుటుంబాలతో సంతోషంగా ఉండాలని జడ్ప్ చైర్మన్ పుట్ట మధు అన్నారు. బస్తీబాటలో భాగంగా ఆదివారం మంథని మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో ఉస్మాన్‌పురలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడి ప్రజలతో మాట్లాడారు. మంథని పట్టణంలోని ఉస్మాన్‌పుర లాంటి ప్రాంతంలోని అనేక మంది యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకున్నారని ఆయన ఆవేదనవ్యక్తం చేశారు. తమ కుటుంబం ప్రతి పేదవాని భవిష్యత్తు గురించి ఆలోచిస్తుందన్నారు. యువత గుడుంబా సేవించాన్ని మానివేయాలని సారా మానేసిన వారికి తాము అసి న్నవిధాలుగా సహాయం అందిస్తామన్నారు. యువత దురలవాట్లకు దూరంగా ఉండి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. గతపాలకులు ప్రజల భవిష్యత్తు గురించి ఏనాడు ఆలోచించలేదని కనీసం ప్రయత్నం చేయలేదన్నారు. ప్రజల గురించి ఆలోచించిన తాము వారానికి ఒక వార్డులో పర్యటించి అక్కడ వారిని చైతన్యపర్చాలని ఈ బస్తీబాట కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. యువత భవిష్యత్తు కోసం ప్రభుత్వ పరంగా తమపరంగా సహాయం అందించటానికి ముందుంటామన్నారు. ఉస్మాన్‌పురకు చెందిన ఇద్దరు సారాయిని తాగటం బంద్‌చేస్తామని జడ్పీచైర్మన్‌కు హామి ఇవ్వటంతో వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, వార్డు కౌన్సిలర్, గర్రెపల్లి సత్యనారాయణతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అఖిల భారత అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా 3వ రోజు ఆదివారం పెద్దపల్లిలోని శ్రీకృష్ణ ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదం సంభవిస్తే చేపట్టాల్సిన చర్యలపై ఆసుపత్రి సిబ్బంది అగ్నిమాపక అధికారులు అవగాహన కల్పించారు. అదేవిధంగా అవగాహన కోసం కరపత్రాలను పంచారు. కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి డి.శ్రీనివాస్, అదనపు ప్రదాన అగ్నిమాపకుడు పి.మహేందర్ రెడ్డి, వాహన చోధకుడు పి.చంద్రయ్య, అగ్నిమాపకులు పి.మనోహర్, పి.నరేందర్ తదితరులున్నారు.

## సింగరేణి కార్మిక కుటుంబాలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు చర్యలు చేపట్టాలి


- సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య




**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కార్మిక కుటుంబాలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఆర్జీ 1 డిజిఎం పర్సనల్ ఇన్‌ఛార్జి నరేన్ చక్రవర్తికి ఆయన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బిఎంఎస్ చేపట్టిన అనేక ఆందోళన కార్యక్రమాలతో రాపిడ్ గ్రావిటీ ఫిల్టరైజేషన్ ఏర్పాటుకు యాజమాన్యం అంగీకారం తెలిపి 20 కోట్ల రూపాయల నిధులను కేటాయించిందని చెప్పారు. అయితే సింగరేణి యాజమాన్యం తప్పుడు నివేదకలతో గోదావరిలో ఉన్న వాటర్‌ను ల్యాబ్‌కు పంపించారని, పూణే ల్యాబ్ వారు ఆనీటిని పరీక్షించి తాగవచ్చని తెలిపారని సింగరేణి అధికారులు చెప్పారని, కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సింగరేణి అధికారులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే కార్మిక కుటుంబాలకు స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వై.సారంగపాణి, ఆకుల హరిణ్, సాయవేణి సతీష్, మాదాసు రవీందర్, పల్లె శ్రీనివాస్, పోరండ్ల వెంకటేశం, ఎల్లావుల కోటయ్య, పెంచాల వెంకటస్వామి, సంగాని సాంబయ్య, పోతరాజు భాస్కర్, నీలం శ్రీనివాస్, ఆరెపల్లి వెంకట రాజం తదితరులున్నారు.

## మట్టిలో వృథా పోకుండా దానం చేసి మానవమనుగడకు తోడ్పడాలి

- సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్




**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** మరణాంతరం నేత్ర, అవయువ, శరీరాలను మట్టిలో వృథా పోనివ్వకుండా దానం చేసి మానవ మనుగడకు తోడ్పడాలని సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రావణ కుమార్ పిలుపునిచ్చారు. సింగరేణి జిఎం సేఫ్టీ సందనాల సాంబయ్య తండ్రి కీ॥శే సందనాల నారాయణ ఇటీవల మరణించగా, ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేసిన సందర్భంగా ఆదివారం వారి స్వగ్రామం కమలాపూర్‌లో సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి జిఎం సేఫ్టీ సందనాల సాంబయ్య సదాశయ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ, సహకరిస్తూ ప్రోత్సహిస్తున్నారని, గతంలో ఆయన అత్తయ్య చనిపోగా నేత్రదానం చేశారని, ఇప్పుడు తండ్రి నేత్రాలను కూడా దానం చేయడం యావత్ సింగరేణికి ఆదర్శం అని కొనియమాడారు. సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలో పని చేస్తున్న వారి సమీప బంధువు దేవనపల్లి శ్రీనివాస్ కుమారుడు సృజన్ రైలు ప్రమాదంలో బ్రెయిన్ డెత్ కాగా, అవయువ దానం చేసి ఆదర్శంగా నిలిచారని అన్నారు. వచ్చిన బంధు మిత్రులకు నేత్ర, అవయువ, శరీర దానాలపై డాక్టర్ బీష్మాచారి అవగాహన కల్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను అభినందిస్తూ అభినందన పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిఎం సేఫ్టీ కార్పొరేటర్ గురువయ్య, జిఎం ఆర్జీ 3 వెంకటేశ్వర్ రావు, జిఎం భూపాలపల్లి శ్రీనివాస రావు, జిఎం సేఫ్టీ మందమర్రి వెంకటేశ ్వర్లు, ఇతర ఉన్నతాధికారులు, కార్మిక నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఫౌండేషన్ ప్రతినిధులు ప్రభాకర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, దేవారెడ్డి పాల్గొని అభినందనలు తెలిపారు.

# మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ

**రామడుగుప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రావు, మహాత్మాజ్యోతిరావుపూలే జయంతులను పురస్కరించుకుని రైజింగ్ సన్ యూత్‌క్లబ్ ఆద్వర్యంలో మాధురి టైలర్స్ వి ఫర్ నీడి ఫౌండేషన్, సభ్యుల సహకారంతో మండల కేంద్రంలోని విన్నర్స్ పాఠశాలలో ఆదివారం మహిళలకు 30 రోజుల ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ ముఖ్య అథితిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌మాట్లాడుతూ టైలరింగ్ ద్వారా మహిళలు చక్కని స్వయం ఉపాధి లభిస్తుందని తద్వారా మహిళలు ఆర్థిక శక్తిగా ఎదిగి సమాజంలో మంచి గౌరవం పొందుతారని అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంజాల ప్రమీల జగన్‌మోహన్ గౌడ్, మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడితిరుపతి, వైస్ చైర్మెన్ చాడ ప్రభాకర్ రెడ్డి, జిల్లా యువజన అవార్డు గ్రహిత గజ్జెల అశోక్, తెలంగాణ అంబెద్కర్ సంఘం చొప్పదండి నియోజక వర్గ అద్యక్షులు జెట్‌పల్లి అనిల్, వార్డు సభ్యులు ఎం,డి. మోయిజ్, ప్రజా ప్రతినిధులు టైలరింగ్ మాస్టర్, ట్రైనర్, మాధవి గౌడ్ తదితరులు పాల్గోన్నారు.




## 17న జెఎన్టీయులో ఎన్నికల కమీషన్ విచారణ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** తాళాలు లేకపోవడం వల్ల స్ట్రాంగ్ రూం తెరవకపోవడంపై హైకోర్టు ఆదేశానుసారం అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం ఈనెల 12 హైదరబాద్‌లోని హైకోర్టుకు హాజరై సోమవారం రోజున విఆర్‌కె కళాశాల స్ట్రాంగ్ రూం వద్ద జరిగిన విషయాన్నంతా వ్రాతపూర్వకంగా కోర్టుకు సమర్పించడం జరిగింది. తాళాలు మాయమవ్వడంపై హైకోర్టు ఆగ్రహించి స్ట్రాంగ్ రూం తాళాలు లేకపోవడం పైన పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేదిక అందించాల్సిందిగా చీఫ్ ఎలక్షన్ కమీషన్‌ను హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఈనెల 17 సోమవారం రోజున జెఎన్టీయు యూనివర్సిటీ కాలేజి (నాచుపల్లి,కొడిమ్యాల మండలం)లో ఉదయం 11.00 గంటలకు సంబంధిత పత్రాలతో విచారణకు హాజరు కావాలని అప్పటి జిల్లా ఎన్నికల అధికారి, డిప్యూటీ ఎన్నికల అధికారికి ఎలక్షన్ కమీషన్ ఉత్తర్వులు జారీ చేసింది.

# ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో ఆదివారం జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో రెండవ రోజు ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల అయిన వ్యవసాయ కళాశాల, వరంగల్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు జమ్మికుంట కృషి విజ్ఞన కేంద్రం వారి సహాకారంతో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా రెండవ రోజు ఓటు హక్కును ప్రజలందరూ వినియోగించుకోవాలని ర్యాలీ నిర్వహించారు. అంతేకాకుండా వయ్యారిభామ గురించి అవగాహన సదస్సు నిర్వహించి గ్రామంలో ఉన్న వయ్యారిభామ మొక్కలను విద్యార్థులు నిర్మూలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి. రాజ్ కుమార్, ఉప సర్పంచ్ పి. శ్రీనివాస్ రావు, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ఎం. శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. సిహెచ్ అనూష, వ్యవసాయ కళాశాల, వరంగల్, రాయన్, మహేష్ శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట గ్రామ వార్డు మెంబర్లు 54 మంది, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఈటల రాజేందర్ రాజకీయ జీవితం కెసిఆర్ బిక్షే

**- కెసిఆర్‌ను విమర్శిస్తే ఊరుకునేది లేదు - నిష్పక్షపాతంగా పని చేస్తున్న అధికారులపై ఆరోపణలు మానుకో**

**- ఎంపిపి ఇరుమళ్ళ రాణి**



**హుజూరాబాద్, ప్రభాతవార్త :** ఈటల రాజేందర్ ఇప్పుడు అనుభవిస్తున్న రాజకీయ జీవితం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పెట్టిన బిక్ష అని హుజూరాబాద్ ఎంపిపి ఇరుమళ్ళ రాణి - సురేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... చెల్పూర్ గ్రామంలో చికెన్ షాపు నిర్వహిస్తున్న వితంతు మహిళపై సర్పంచ్ నేరేళ్ళ మహేందర్‌గౌడ్ దుర్భాషలాడడం వల్లే ఆత్మహత్యయత్నానికి పాల్పడిందని అన్నారు. గ్రామంలో సుమారుగా పది డబ్బాలు ఉన్నప్పటికి గత మూడు సంవత్సరాలుగా ఆ మహిళను మాత్రమే డబ్బా తొలగించాలని వేధిస్తున్నాడని సదరు మహిళ గతంలో అధికారులకు సైతం ఫిర్యాదు చేశారని తెలిపారు. సర్పంచ్ వేధింపుల వల్లే ఆత్మహత్యకు పాల్పడిందని సదరు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో నిష్పక్షపాతంగా పని చేస్తున్న సిఐపై ఈటల రాజేందర్ ఆరోపణలు చేయడం భాదకరమని అన్నారు. భాదిత మహిళకు భరోసా నివాల్సింది పోయి వేధింపులకు పాల్పడ్డ బిజెపి నాయకునికి ఈటల రాజేందర్ వత్తాసు పలకడం సిగ్గుచేటని అన్నారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మహిళలపై దాడులు జరుగుతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ షీ టీంలను ఏర్పాటు చేసిన మహిళలకు రక్షణ కల్పిస్తున్నారని అన్నారు. ఈటల రాజేందర్ చేసినట్లు హత్య, కక్ష్య సాధింపు రాజకీయాలు ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి చేయడని, ఈటల రాజేందర్ మంత్రిగా ఉన్న సమయంలో తిప్పారపు సంపత్, తన అనుచరులపై తప్పుడు కేసులు బనాయించడని, పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్‌పై కేసులు పెట్టి వేధించడం వల్లే మృతి చెందిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో 3500 మందికి దళిత బంధు రాలేదని అబద్దపు ప్రచారాలు చేస్తున్నాడని, గత పది రోజులుగా దళిత బంధు రానివారు దరఖాస్తులు చేసుకునే అవకాశాన్ని ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి కల్పించారని తెలిపారు. ఈటల రాజేందర్ తన రాజకీయ లబ్ది, ఉనికి కోసమే ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. మహిళలను కించ పరిచే విధంగా మాట్లాడితే ఈటల రాజేందర్‌ను నియోజకవర్గంలో తిరుగనియ్యా మని హెచ్చరించారు. ఆయనకు ఆస్తులు సంపాదించకోవడంపై ఉన్న శ్రద్ధ హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధిపై ఏనాడు లేదని అన్నారు. పాడి కౌశిక్‌రెడ్డికి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్లు కళ్ళెపల్లి రమాదేవి, మొలుగు సృజన, మారెపల్లి సుశీల, ఉజ్మా నూరిన్, నాయకురాళ్ళు పావని, కొయ్యడ శ్రీదేవి తదితదరులు పాల్గొన్నారు.

# సిఎల్‌పి నాయకులు బట్టి విక్రమార్క పాదయాత్రను విజయవంతం చేయాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్**



**పెగడపల్లి, ప్రభాతవార్త :** సిఎల్‌పి నాయకులు బట్టి విక్రమార్క పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో మాట్లాడుతూ ఈ నెల 18 న ధర్మారం మండలం నుండి దొంగతుర్తి వరకు సాగే పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో నంచర్ల, లింగాపూర్ సర్పంచ్‌లు గోలి మహేందర్ రెడ్డి, ఈరెల్లి శంకర్, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, తడగొండ రాజు, ప్రధాన కర్యాదర్శి చాట్ల విజయ భాస్కర్, నాయకులు సురకంటి సత్తిరెడ్డి, పూసాల తిరుపతి, మద్దెల సుధీర్, తోట మల్లేశం, శ్రీరామ్ అంజయ్య, తిరుపతి, జితేంధర్ గౌడ్, రమణారెడ్డి, రాజేష్ తదితరులు ఉన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కోమిరెడ్డి రాములు

**రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజేశం గౌడ్**



**జగిత్యాల,ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాల రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన వ్యక్తి కోమటిరెడ్డి రాములని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గుడిసెల రాజేశం గౌడ్ పేర్కొన్నారు.మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు ద్వాదశ దినకర్మ కార్యక్రమానికి శ్రద్దాంజలి ఘటించిన తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ మాజీ మంత్రి గొడిసెల రాజేశం గౌడ్.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి నాయకుడి దశ నుండి ఉమ్మడి రాష్ట్రంలో మెట్‌పల్లి ఎమ్మెల్యేగా ప్రజా రాజకీయాల్లో చురుకైన నాయకుడిగా బడుగు బలహీన వర్గాల అభ్యన్నతికి,రైతుల మేలు కొరకు,ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో తోడ్పాటు అందించినటువంటి కొమిరెడ్డి రాములు మృతి చెందడం చాలా బాధాకరమని వారన్నారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అలాగే వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడిని మనోధైర్యాన్ని ఇవ్వాలని అన్నారు.వారితో పాటు యమపూర్ రామారావు పుదరి అరుణ,తుల రాజేంధర్,సల్లూరి రాజుగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# రూ.1.50 లక్షల ఎల్వోసి అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణ 6వ వార్డుకు చెందిన బుసర్తపు తిరుపతి కాలు ఇన్ఫెక్షన్‌తో కోల్పోగా కృత్రిమ కాలు నిమిత్తం ఆర్థిక ఇబ్బందులతో భాదపడుతుండగా స్థానిక యూత్ నాయకులు ప్రతాప్ విషయాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిమ్స్‌లో శస్త్ర చికిత్స నిమిత్తం రూ.1.50 లక్షల విలువగల ఎల్వోసిని తిరుపతి భార్యకు ఆదివారం అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.తిరుపతికి రూ.1.50 లక్షల ఎల్వోసి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే తిరుపతి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# వావిలాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం అంటూ ఆటపాటలతో కేరింతలు**



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** 1985 - 86 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలో 37 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకుని ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. సోషల్ మీడియా వాట్సాప్ గ్రూప్ ద్వారా ఆదివారం కలుసుకుని ఒకరికొకరు ఆలింగనం చేసుకుని ఆత్మీయత పంచుకుని ఆనంద భాష్పాలురాల్చరు. ఇన్ని రోజులు ఎక్కడ ఉన్నారో తెలియదు, ఊరుకోకరు ఉద్యోగరీత్యా కుటుంబ బాంధవ్యాల రీత్యా బాధ్యతతో సతమతమయ్యే మిత్రులంతా 37 ఏళ్ళ తర్వాత కలుసుకుని ఒకరి బాధలు ఒకరు కష్టసుఖాలు తెలుసుకున్నారు. స్నేహమేరా జీవితం... స్నేహమేరా శాశ్వతం అంటూ కేరింతలు కొడుతూ ఆట పాటలతో, డ్యాన్సులతో ఆదరగొట్టేశారు. జన్మనిచ్చినది తల్లిదండ్రులైతే తప్పుడు మార్గంలో నడవకుండా బెత్తంతో దండించి తలపై మొట్టికాయలేసి విద్యాబుద్దులు నేర్పి సమాజంలో మంచిమార్గంలో నడవడానికి మార్గం సుగమనం చేసి జీవితానికి అర్ధం చెప్పిన అతికష్టమైన అప్పటి గురువుల (ఉపాధ్యాయుల) అడ్రస్ తెలుసుకుని స్కూల్ కు రప్పించుకుని శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందజేసి విద్యార్థులంతా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆడిన ఆటలు పాడిన పాటలు చిలిపి చేష్టలు గుర్తు చేసుకుని ఆనంద భాష్పాలు రాల్చరు. చదివిన స్కూల్ రూమ్స్ కలియతిరిగి చూసుకుని మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు సుఖ్ దేవ్, రాజిరెడ్డి, రామానుజాచార్యులు, సత్తయ్య, రాంబాబు, తిరుపతయ్యలను పూర్వవిద్యార్థులు ఘనంగా శాలువాలతో సన్మానించి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వావిలాల ఎంపిటిసి మర్రి మల్లేశం, పూర్వ విద్యార్థులు బోయిని నర్సయ్య, జక్కే వీరస్వామి గౌడ్, రామిడి తిరుపతి రెడ్డి, అంజలి దేవి, మర్రి ఓదెలు, ఎండి గౌస్, అక్బర్, జి. సంపత్ రావు, జేలేందర్, టి. శ్రీనివాస్, ఎన్. శ్రీనివాస్, గోపాల్ రావు, ప్రకాష్ రావు, పి. లింగరావు, వి. లింగరావు, వీరగోపాల్ రావు, వీరస్వామి, శ్యామ్, విష్ణుమూర్తి, సమ్మయ్య, నరేందర్ రెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు ఉచితంగా బస్సు పాసుల పంపిణీ

**మల్యాల, ప్రభాత వార్త:**



ఆర్టీసీ బస్సులలో వికలాంగులకు రాయితీపై ప్రయాణించేందుకు బస్ పాసులను అందజేస్తున్నట్లు జగిత్యాల డిపో మేనేజర్ వెంకట నర్సప్ప తెలిపారు. మల్యాల మండల కేంద్రంలోని అర్హులైన పలువురు వికలాంగులకు బస్సు పాసులను ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ.... ప్రయాణికులకు మెరుగైన సేవలతో పాటు రాయితీపై వికలాంగులకు బస్సు పాసులను నేరుగా గ్రామాలకు వెళ్ళి అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు వాహనాలను నిర్వహించి వాటి వల్ల ప్రమాదాల నిర్మూలన తో పాటు సురక్షితమైన గమ్యానికి ఆర్టీసి ఒకటే మార్గమని ఈ సందర్భంగా డిఎం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల జడ్‌పిటిసి రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుదర్శన్, బిఆర్ఎస్ నాయకులు జనగాం శ్రీనివాస్, ఫ్యాక్స్ చైర్మన్ రామలింగారెడ్డి, ఆర్టీసీ సిబ్బంది కొక్కుల లక్ష్మీకాంత్, వినయ్ కుమార్, రమణ, మల్లేశం పాల్గొన్నారు.

# రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఆదరించండి

## - బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్

మంథని రూరల్ - ప్రభాతవార్త

రాష్ట్రంలో మరో ఆరునెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయని ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరించాలని అదేవిధంగా మంథని నియోజ కర్గంలో బిఆర్ఎస్ నాయకుడు పుట్ట మధుకు మద్దతుగా ప్రతి ఒక్కరు నిలబడాలని మండల



బిఆర్ఎస్ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్ అన్నారు. ఆదివారం ప్రభుత్వ పథకాలను ప్రజలు వివరించటానికి మండలంలోని ఆరెంద గ్రామంలో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని పేదలకు, మహిళలకు అన్నివర్గాలవారికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని దళితులకు దళిత బంధు ద్వార ఉపాధికల్పిస్తుందన్నారు. రైతులకు రైతుబంధు, రైతుభీమాలాంటి అనేక పథకాలను అమలు చేస్తుందని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆరెంద సర్పంచ్ శ్రీకళ, నాయకులు జనార్ధన్‌రెడ్డితో పాటు పలువురుపాల్గొన్నారు.

# మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే దాసరి

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించిన పలు కుటుంబాలను ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనరసయ్య,ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రెడ్డి,సర్పంచులు మాడ కొండల్‌రెడ్డి, విజేందర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి,ఎంపీటీసీ కొత్తిరెడ్డి,ప్రేమలత, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు కనకయ్య, నాయకులు బూర్ల సత్యనారాయణ, శాంతిరెడ్డి, శరత్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నారా యణరెడ్డి, సంజీవరెడ్డి,మాజీ ఎంపిపి కళ్లెం లక్ష్మణ్, తిరుపతిరెడ్డి, రాజకొమురయ్య,పున్నం కవ్వంపల్లి అనిల్, సమ్మయ్య, న్యాతరి పోచయ్య,యూత్ మండలాధ్యక్షుడు కప్పల ప్రవీణ్‌తో పాటు



పలువురు ఉన్నారు.

# ఇంటింటికి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎంపిపి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని గుంపుల, గూడెం, ఇందుర్తి, బాయమ్మపల్లి, శానగొండ, రూప నారాయణ పేట గ్రామాలలో లబ్ధిదారలకు ఒక్కొక్కరికి ఒక లక్ష 116 రూపాయల చొప్పున కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎంపిపి కునారపు రేణుక దేవి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్ ఆడపడుచులకు పెళ్ళి కానుకగా పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి అందిస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. అలాగే ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి ఆదేశాల మేరకు కళ్యాణ లక్ష్మి చెక్కులు గ్రామాల వారిగా లబ్ధిదారుల ఇంటింటికి వెళ్ళి చెక్కులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షులు కావేటి రాజు యాదవ్, సర్పంచులు అంకం రమేష్, గుంటి సనిత శ్రీనివాస్, కొమురయ్య, సంధ్యారాణి శ్రీనివాస్, తిప్పారపు చిరంజీవి, ఎల్లస్వామి, ఎంపిటిసిలు జిల్లా తిరుపతి, శారద సంపత్, ఆలయ కమిటి డైరెక్టర్ పరుపాటి మహేందర్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, ఉప సర్పంచ్ గట్టు మహేష్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు బియ్యం పంపిణీ చేసిన ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన దేవునూరి లింగయ్య, రామంచ అశ్విని కుటుంబాలను ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ ఇంటికి వెళ్ళి పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తన సానుభూతి తెలిపారు. అనంతరం ఒక్కొ కుటుంబానికి 50 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుంటి కిష్టయ్య, గంగాధర్, జగదీష్, కొమురయ్య స్వామి, తిరుపతి, సంపత్, వేణు కుమార్, సదయ్య గౌడ్, చంద్రమౌళి, అంజయ్య, శ్యామ్, శ్రీనివాస్, శ్రీకాంత్, నరేందర్ పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

జన్నారం, ప్రభాతవార్త

జన్నారం మండలం పరిషత్ సర్వసభ్య సమావేశం నేడు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ అరుణారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు పూర్తి సమాచారంతో సకాలంలో హాజరుకావాలని కోరారు.

# ఇందుర్తిలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎంపిపి, సర్పంచ్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామంలో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను ఎంపిపి కునారపు రేణుక దేవి, సర్పంచ్ అంబాల సంధ్యారాణి శ్రీనివాస్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ... సిఎం కేసీఆర్ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు పెట్టి అమలు చేశారన్నారు. అందులో భాగంగా పేదింటి ఆడబిడ్డల పెండ్లీలకు కానుకగా కళ్యాణ లక్ష్మి పథకం కింద ఒకరికి ఒక లక్ష 116 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లబ్ధిదారులకు అందజేస్తున్నామన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందుర్తి గ్రామంలో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఇంటింటికి పోయి చెక్కులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు మండల అధ్యక్షులు కావేటి రాజు యాదవ్, సర్పంచులు అంబాల సంధ్యారాణి శ్రీనివాస్, గోవిందుల ఎల్లస్వామి, ఎంపిటిసి తిప్పారపు శారద సంపత్, ఓదెల మల్లన్న, ఆలయ కమిటి సభ్యులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, పరుపాటి మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ బొడ్డిరెడ్డి రాజిరెడ్డి, విఆర్ఏ మహేష్, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.




# పోతరవేన క్రాంతిని పరామార్శించిన జడ్పీచైర్మన్

మంథని - ప్రభాతవార్త



మంథని మున్సిపల్ పరిధిలోని బోయినిపేట గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు పోతరవేన క్రాంతికుమార్ తల్లి పోతరవేన లక్ష్మి ఇటీవల మృతిచెందగా ఆదివారం జడ్పీ చైర్మన్ పుట్ట మధు పరామార్శించారు. బోయినిపేట గ్రామంలోని క్రాంతికుమార్ ఇంటివెళ్లి ఆయనను పరామార్శించారు. ఈ సందర్బంగా మృతురాలు లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈయన వెంట కౌన్సిలర్లు కాయితి సమ్మయ్య, నక్క నాగేంద్ర శంకర్, కుర్రు లింగయ్య, గర్రెపల్లి సత్యనారాయణతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామార్శించిన చల్లా నారాయణరెడ్డి

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన పులి హన్మయ్య ఇటీవల మృతిచెందగా ఆదివారం దశదినకర్మ కార్యక్రమానికి హజరైన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి హన్మయ్య చిత్రపటానికి నివాళులు అర్పించి మృతుని కుటుంబ సభ్యులన్ని పరామార్శించారు. మృతుడు హన్మయ్య తన మిత్రుడైన పర్శ బక్కయ్యకు మామకావటంతో ఆయన తన ప్రగాడ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ ఎంపిటిసి సత్యనారాయణరెడ్డి, టిజిబికెఎస్ నాయకులు జక్కిరెడ్డి, భూమారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, బొంతల రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జూలపల్లి సర్వసభ్య సమావేశం

ఎలిగేడు,ప్రభాతవార్త :

జూలపల్లి మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ కూసుమట్ల రమాదేవి అధ్యక్షతన సోమవారం నిర్వహిస్తున్నట్లు జూలపల్లి ఎంపీడీవో వేణుగోపాల్‌రావు తెలిపారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విఫ్ ఎమ్మెల్యే భానుప్రసాద్‌రావు,పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డిలు హాజరవుతారని మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, చైర్మన్లు సకాలంలో హాజరుకావాలని కోరారు.

# తాటిచెట్టుపై నుండి పడి గాయాల పాలైన గీత కార్మికుడు

ప్రభాతవార్త, ఇల్లందకుంట:

ఇల్లందకుంట మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన అరెల్లి రమేష్‌గౌడ్(40) ఆదివారం ఉదయం ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి పడి ప్రక్కటెముకలు విరిగి తీవ్ర గాయాల పాలైనాడని తోటి గీత కార్మికులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన రమేష్‌గౌడ్ కుటుంబం కల్లు గీస్తే వచ్చే ఆదాయంపైనే ఆధారపడి ఉందని, కావున ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని తోటి గీత కార్మికులు కోరుతున్నారు.

# మంత్రి కేటీఆర్ కృషితో నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి లబ్ది

**- తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్శ హన్మాన్లు - భీముని మల్లారెడ్డిపేటలో ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం**

గంభీరావుపేట, ప్రభాతవార్త : మంత్రి కేటీఆర్ కృషితో సిరిసిల్ల నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి ఏదో ఒకరకమైన లబ్ధి చేకూరిందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు పర్శ హన్మాన్లు అన్నారు. గంభీరావుపేట మండలం భీముని మల్లారెడ్డిపేట గ్రామంలో ఆదివారం నిర్వహించిన ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కావడం నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు. కులం మతం అధికార పక్షం ప్రతిపక్షం అని చూడకుండా అందరికీ న్యాయం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి రావడం తన వ్యక్తిగత కిరీటంలా భావించడం లేదన్నారు. ముదిరాజ్‌లు విద్యా, ఉద్యోగ, ఆర్థిక రంగాల ఎదుగుదలకు తనవంతు కృషిచేస్తానన్నారు. తెలంగాణ ప్రభుత్వం బలహీన వర్గాల పిల్లలకై వేల సఖ్యలో గురుకుల పాఠశాలలు కళాశాలలు స్థాపించారని ముదిరాజ్ పిల్లలను మధ్యలో విద్యను మాన్పించకుండా ప్రతి ముదిరాజ్ కుటుంబం తమ పిల్లలను ఉన్నత విద్యకు ప్రోత్సహించాలని కోరారు. 14 శాతం జనాభాతో 50 లక్షల మంది ముదిరాజ్‌లు రాష్ట్రంలో ఉన్నట్లు తెలిపారు. ముదిరాజ్‌ల సమస్యలు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మరియు మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ముదిరాజ్‌లను బీసీ డి నుండి బీసీ ఏ గ్రూపుకు మార్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ



కుల గణన చేపట్టి కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు. చట్ట షభల్లో బీసీ రిజర్వేషన్ కల్పించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని అధికార పార్టీ బిజెపిని ఈ సందర ్భంగా డిమాండ్ చేశారు. పెద్దమ్మ ఆలయంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ముదిరాజ్ సంఘం నాయకులు హనుమాన్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ గ్రామశాఖ అధ్యక్షులు మెతుకు రాజు, మండలశాఖ అధ్యక్షులు వీరబోయిన రమేష్, ప్రధాన కార్యదర్శి షాత్ర బోయిన లక్ష్మణ్, నాయకులు నాగారపు దేవేందర్, రాజేందర్, శివంది, దేవేందర్, దేవయ్య, సుతారి బాలవ్వ, పిట్ల శ్రీమతి నరసయ్య, బాబు, రాజు, తిరుపతి, నరేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చేయాలని లింగంపేట వాసుల ఆందోళన

**- నిందితులను శిక్షించాలని ఎన్గల్‌లో నిరసన**

**- పోలీసుల జోక్యంతో ఆందోళన విరమణ**

చందుర్తి, ప్రభాతవార్త : తమ కుమారుడిని హత్య చేశారంటూ న్యాయం చేయాలని లింగంపేట గ్రామానికి చెందిన బండారి శ్రీనివాస్-రేణుకతో పాటు గ్రామస్తులు చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో ఆదివారం ఆందోళన చేపట్టారు. లింగంపేట గ్రామానికి చెందిన బండారి శివ(19) అనే యువకుడు ఎన్గల్ గ్రామానికి చెందిన ఓ యువతను ప్రేమిస్తున్నాడని కోపంతో బోయినపల్లి మండలం కోరెం గ్రామంలో శివను హత్య చేశారని లింగంపేట గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. యువత ఇంటిముందు నిరసన తెలిపేందుకు ఎన్గల్ గ్రామానికి చేరుకోగా విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి చేరుకొని ఆందోళనలను చెదరగొట్టారు. ఎన్గల్ గ్రామానికి చెందిన యువతి కుటుంబ సభ్యులు, బంధువులు బోయినపల్లి మండలం కోరెం గ్రామంలో బీరప్ప పట్నాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇదే ఉత్సవాలకు శివ కూడా వెళ్లారు. బీరప్ప ఉత్సవాలలో ఉన్న శివపై యువతి బంధువులు దాడి చేయడంతోనే తలకు గాయాలైనట్లు శివ కుటుంబ



సభ్యులు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ తమ కుమారుడి మృతికి కారణమైన యువతి కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని శివ తల్లిదండ్రులు రేణుక శ్రీనివాస్ భోరున విలపించారు. మృతుని కుటుంబ సభ్యులకు అండగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దప్పుల అశోక్ నిలిచారు. శివ హత్యతతో సంబంధం ఉన్న నిందితులపై చర్యలు తీసుకోవాలని దప్పుల అశోక్ డిమాండ్ చేశారు. గ్రామంలో ఎలాంటి ఉద్రిక్తత పరిస్థితులు చోటు చేసుకోకుండా వేములవాడ సీఐలు వెంకటేష్, భన్సీలాల్, ఎస్ఐలు నాగరాజు, రమేష్, ప్రభాకర్, మహేందర్, రమాకాంత్ ఆధ్వర్యం లో భారీ బందోబస్తు నిర్వహిం చారు. ఏదేమైనా ప్రేమ వ్యవహారం లోనే యువకుడు బలైనట్లు మండల ంలో చర్చ జరుగుతుంది.

# ప్రజాసేవలో దుబ్బాక రమేష్

**-ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం అందిస్తూ ఆర్థికసాయం అందజేత**

**- జిల్లా వ్యాప్తంగా దుబ్బాక సేవలు**

తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామ వాస్తవ్యుడు దుబ్బాక రమేష్ తల్లిదండ్రులు రాజవ్వ, మల్లయ్యలు...వీరిది సాధారణ మధ్య తరగతి కుటుంబం..దుబ్బాక రమేష్ చిన్నతనం నుండి కష్టపడుతూ అంచలంచెలుగా ఎదిగి కరీంనగర్‌లో స్థిరపడ్డాడు. ఊరిపై మమకారంతో పేద ప్రజలకు సాయం చేయాలనే లక్ష్యంతో గ్రామంలో ఉన్న పేదలకు సాయం చేసేవాడు. ఈ సేవలు ఊరు, మండలం దాటి జిల్లాకు విస్తరించాయి. గత నాలుగు, ఐదు సంవత్సరాలుగా నిరుపేదలకు సేవ చేస్తూ సామాజిక సేవకుడిగా దుబ్బాక రమేష్ జిల్లా ప్రజల మన్ననలు పొందుతున్నాడు. రమేష్ ప్రస్తుతం రాజకీయాల్లో రాణిస్తూ, జిల్లా రజక సంఘం అధ్యక్షునిగా, బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్నారు.

**రమేష్ సేవలు ఇలా...**

కరోనా విపత్కర సమయంలో లారీ లోడ్ బియనయంను పేదలకు పంపిణీ చేసి తన పెద్ద మనసును చాటుకున్నాడు. 300 మంది పేదింటి ఆడబిడ్డలకు పుస్తె, మట్టెలు, అభాగ్యులకు బియ్యం, నిత్యావసర సరుకులు, అనారోగ్యం బారినపడ్డవారికి ఆర్థికసాయం, భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ఇండ్లు కూలిపోయి నిరాశ్రయులైన బాధితులకు సాయం అందివ్వడంతో పాటు దేవాలయాలకు, మహనీయుల విగ్రహాలకు విరాళం అందిస్తూ తదితర సేవా కార్యక్రమాలు చేస్తుంటారు.

## రమేష్ సేవలు అభినందనీయం



దుబ్బాక రమేష్ నేను స్నేహితులము. ఇద్దరం కలిసి చదువుకున్నాము. చిన్నతనం నుండే రమేష్‌కు సాయం చేసే గుణం ఉండేది. ఇప్పుడు రమేష్ జిల్లా వ్యాప్తంగా పేదలకు సాయం అందివ్వడం గర్వంగా ఉంది. ఇంకా భవిష్యత్తులో రమేష్ సేవలు విస్తరించాలని కోరుకుంటున్నా.

- ఎంపిటిసి బైరినేని రాము, చిన్నలింగాపూర్

## రమేష్‌కు జీవితాంతం రుణపడి ఉంటాం



మా భర్తకు గత కొన్ని రోజుల క్రితం గుండెపోటు వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న సామాజిక సేవకార్యకర్త దుబ్బాక రమేష్ గుండె ఆపరేషన్ ఖరునచల నిమిత్తం హాస్పిటల్‌కు వచ్చి ఆర్థికసాయం అందించారు. దిక్కుతోచని స్థితిలో రమేష్ సాయం అందించడంతో మా ఆయన ఆసుపత్రిలో ప్రాణాలతో కోలుకున్నారు. ఇంతసాయం అందించిన రమేష్‌కు మా కుటుంబం తరపున జీవితాంతం రుణపడి ఉంటాం.

-గుర్రం పద్మ

# బూత్ స్థాయిలో బిజెపిని బలోపేతం చేయాలి

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్**



గంభీరావుపేట, ప్రభాతవార్త : బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో మండల బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బూత్ స్థాయిలో పార్టీ గెలిస్తే, నియోజకవర్గం గెలుస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా బూత్ స్థాయిలో ప్రతి బిజెపి కార్యకర్త పార్టీ గెలుపుకు కృషిచేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల బిజెపిశాఖ అధ్యక్షులు గంట అశోక్, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, గడ్డమీది ప్రసాద్‌రెడ్డి, వార్డు సభ్యులు రాజిరెడ్డి, సీనియర్ నాయకులు సర్వోత్తం, స్వామిరాజ్, రాజుగౌడ్, కోడె రమేష్, మల్లేష్ యాదవ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా గోవర్ధన్



హుజూరాబాద్, ప్రభాతవార్త ః హుజూరాబాద్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా గోవర్ధన్ ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి వేల్పుల రత్నం తెలిపారు. ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయని తెలిపారు. ధ్రాన కార్యదర్శిగా చింతకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా డాక్టర్ గంద్ర లీలారావు, సంయుక్త కార్యదర్శిగా కంది శ్రీను, కోశాధికారిగా ఎండి అబ్దుల్‌మదీన్, కార్యవర్గ సబ్యులుగా మండల యాదగిరి, పోలోజు శ్రీనివాస్‌లు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో సాదుల రవీందర్ బాబు, కొలిపాక సారయ్య, పల్కల ఈశ్వర్‌రెడ్డి, సొల్లు సారయ్య, పరాంకుశం కిరణ్‌కుమార్, ఇనుముల రీందర్, ప్రసాద్‌బాబు, కుసుమ సారంగపాణి, గంగిశెట్టి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ఆరోపణలు చేయడం తగదు

**- పట్టణ సిఐ బొల్లం రమేష్**




హుజూరాబాద్, ప్రభాతవార్త ః భాద్యతాయుతమైన పదవిలో ఉండి తనపై తప్పుడు ఆరోపణలు చేయడం తగదని పట్టణ సిఐ బొల్లం రమేష్ అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తతతీత నెలత 12న మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన షాబుద్దీన్ అనే వ్యక్తి తన తల్లి ఆత్మహత్యయత్నానికి పాల్పడిందని, ఇందుకు గ్రామ సర్పంచ్ నేరేళ్ళ మహేందర్‌గౌడ్, వార్డు మెంబర్ అజ్జులే కారణం అంటూ ఫిర్యాదు చేశాడని తెలిపారు. ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేశామని పేర్కొన్నారు. ఈ ఘటనలో గ్రామ సర్పంచ్‌తో పాటు వార్డు మెంబర్‌ను అరెస్ట్ చేసి వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరు పరిచామని తెలిపారు. చట్ట పరిదిలోనే కేసును విచారణ చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కొంతమంది నాయకులు, ప్రజాప్రతినిధులు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. కేవలం పోలీసులపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

# ఎమ్మెల్యే వైఫల్యాలను నిరసిస్తూ కాంగ్రెస్ వంట వార్పు

**చెన్నారావుపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త**

రోడ్ల మరమ్మత్తు నిర్మాణాల్లో ఎమ్మెల్యే వైఫల్యాలను నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చేపట్టిన సంఘటన చెన్నారావుపేట మండల కేంద్రంలో ఆదివారం నెలకొంది. మండల కేంద్రంలో నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారి అభివృద్ధికి నోచుకోక అధ్వానంగా మారిపోయింది. అలాగే మండల కేంద్రంలోని ఉప్పరపల్లి రహదారి గుంతలు పడి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారులతో ప్రయాణికులు అవస్థలు పడటమే గాక స్థానికులు సైతం దుమ్ముతో పడరాని పాట్లు పడుతున్నారు. ఇటీవలే ఎమ్మెల్యే ఇట్టి అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. కేవలం శంకు స్థాపనలే కనిపిస్తున్నాయి తప్పా అభివృద్ధి పనులు జాడా లేకుండా పోయాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అంతే గాక మండలంలో సైతం పలు గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా మారిపోయాయి.

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో వంట వార్పు..**

కాగా ప్రధాన రహదారులు ఇంత అద్వానంగా ఉన్నా ప్రభుత్వం గాని స్థానిక శాసన సభ్యులు కాని ఏ మాత్రం పట్టించుకోవడం లేదంటూ కాంగ్రెస్ పార్టీ ఆందోళనకు సిద్ధమైంది. ఈ మేరకు ప్రధాన రహదారిపై వంట వార్పు నిర్వహించారు. అలాగే రహధారిపై బైఠాయించి ధర్నా రాస్తారోకో చేపట్టారు. మండుటెండలో సైతం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలంతా రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినా దాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ మాట్లాడుతూ మండలంలో రోడ్ల దుస్తితి రాష్ట్రంలో మరెక్కడ లేదన్నారు. రోజు రాకపోకలతో ప్రయాణికుల



ప్రాణాలతో చలగాటం ఆడుతున్నార న్నారు. ఇదే రహదారిపై అధికార పార్టీ ప్రజాప్రతినిధులు వెళుతు న్నారు తప్పా పట్టించుకోవడం లేదన్నారు. బిఆర్ఎస్ నాయకులకు చెప్పే మాటలకు చేసే పనులకు పొంతన లేదన్నారు. దుమ్ము దూలితో ప్రజలు గగ్గోలు పెడుతున్నా కనీసం కనికరం లేదన్నారు. ఇవే కాక మండలంలో సైతం రోడ్ల దుస్థితి కడు దయనీయంగా ఉందన్నారు. ఇప్పటి నుండి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ దశల వారి ఆందోళనలకు సిద్దంగా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల ఉపాధ్య క్షులు నన్నెబోయిన రమేష్‌యాదవ్, కాంగ్రెష్ వర్కింగ్ ప్రెసిడెంట్లు, సర్పంచ్‌లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, మాదారపు భాస్కర్, బద్రు, రమేష్, మాజీ ఎంపిటిసిలు ఆవుల రాములు, ఇంద్రసేనారెడ్డి, మైబు సింగ్ రాథోడ్, మోహన్ నాయక్, పోలెపెల్లి బిక్షపతి, జోరు వీరయ్య, పెరు మాండ్ల మల్లారెడ్డి, ఎడ్ల నారాయణ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అద్యక్షులు బండి హరీష్, గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, పులుచేరు రాజేందర్ తదితరులు ఉన్నారు.

# ఎంచుకున్న రంగంలో స్వశక్తితో ఎదగాలి

**ఎంపి మాలోతు కవిత**



**నెల్లికుదురు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఉద్యోగాల వైపు చూడకుండా, తాము ఎంచుకున్న రంగల్లో రంగంలో పట్టుదల కలిగి స్వశక్తితో ఎదుగి జీవితంలో ఆర్ధికంగా రాణించాలని మానుకోట ఎంపి మాలోతు కవిత అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి వాస్తవ్యుడు పెరుమాండ్ల శంకర్ ఏర్పాటు చేసుకున్న శివసాయి ఐరన్ అండ్ హార్డువేర్ షాపును స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరెడ్డి, వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్‌తోపాటు పలువురితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ....ప్రతి వ్యక్తి జీవితంలో ఆర్ధికంగా ఎదుగాలంటే కేవలం ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా తనకు నచ్చిన వ్యాపార సముదాయంలో తనకున్న నైపుణ్యాలతో వినియోగదారులకు విశిష్ట సేవలందిస్తూ వ్యాపారాన్ని పెంచుకుంటూ జీవితంలో తాను అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెన్నాకుల శ్రీనివాస్ పెరుమాండ్ల మల్లేషం, బొల్లు లింగమూర్తి, పెరుమాండ్ల శ్రీదర్, వెన్నం క్రాంతి కుమార్, తాళ్ళ శ్రీఫాల్‌రెడ్డి, ఆదిరెడ్డి, సతీష్, పిట్టల యాకయ్య, రుద్రారపు రవి, తాళ్ళ యాకయ్యతోపాటు పలువురు పాల్గొన్నారు.

# అనారోగ్య కారణాలతో యువకుడి మృతి

**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :**



స్టేషన్‌ఘన్‌పూర్ మండలం చాగల్లు గ్రామానికి చెందిన యాట రంజిత్ అనే యువ కుడు అనారోగ్య కారణాలతో ఆదివారం మృతిచెందాడు. ఈసందర్భంగా జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు సర్పంచ్‌లఘోరం మండల అధ్యక్షుడు పోగుల సారంగపాణి రంజిత్ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చేపూరి ప్రభాకర్, బీఆర్ఎస్ గ్రామశాఖ యూత్ అధ్యక్షులు పొన్న రాజేష్, యాట వెంకటయ్య, చాతరబోయిన లక్ష్మీనారాయణ, అన్నెపు ఐలయ్య, సదానందం, యాకయ్య, చిన్న సదానందం పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి రూ.5వేల ఆర్ధిక సహాయం

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**



మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన జిమ్మిడి సందీప్ కుటుంబానికి డాక్టర్ అజ్మీర ప్రహ్లాద్ రూ. 5వేలు ఆర్ధిక సహాయం అందించారు. ఆదివారం లక్ష్మీపురం గ్రామానికి చేరుకున్న డాక్టర్ అజ్మీర ప్రహ్లాద్ కార్యకర్తలతో కాసేపు చర్చించారు. అనంతరం ఇటీవల గాయపడి మృతి చెందిన జిమ్మిడి సందీప్ కుటుంబానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం కుటుంబ ఖర్చుల నిమిత్తం రూ. 5వేలు ఆర్ధిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాదం జరిగితే బాధ్యులేవరూ..?

**అత్యంత ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్**

**బిల్లుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ మరమ్మతులపై లేదు**

**ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్న రైతులు**



**మల్హర్‌రావు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్లలోని ఎర్రమంటి బొందల సమీపంలోని రహదారి వెంట ఉన్న వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ అత్యంత ప్రమాదకరంగా తక్కువ ఎత్తులో ఉండడంతో ఎప్పుడు ప్రమాదం జరిగి, పశువులు, మనుషులు ప్రమాదానికి గురయ్యే ప్రమాదం లేకపోలేదు. ట్రాన్స్‌ఫార్మర్ తక్కువ ఎత్తులో ఉండడంతో అటువైపు మేతకు వెళ్లిన పశువులు తగిలి మృత్యువాత పడితే బాధ్యులేవరని పలువురు ప్రజలు సంబంధిత అధికారులను ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ ఛార్జీల వసూళ్లలో ఉన్న శ్రద్ధ సౌకర్యాల కల్పనపై లేకపోవడం ఏమిటని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రధాన రహదారి పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రమాదం జరుగక ముందే మరమ్మతులు చేపట్టి చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని పలువురు రైతులు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# విశ్వతేజానికి .. విజేతలు కండి..!

**-జిల్లా వాలీబాల్ క్రీడాకారులకు నగదు సహాయం -భూపతిపూరంలో జిల్లా క్రీడలు ఆడటం ఎంతో గొప్పది -అందరూ ఎదిగినప్పుడే గ్రామాల ప్రగతి సాధ్యం -ములుగు ఎమ్మెల్యే సీతక్క క్రీడాకారులకు అభినందనలు -తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్**



**తాడ్వాయి, ప్రభాతవార్త :**

జిల్లా క్రీడల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన ప్రతి ఒక్క క్రీడాకారుడు విశ్వతేజానికి ఎదిగి విజేతలు కావాలని తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బొల్లు దేవేందర్ అన్నారు. చివరి రోజున భూపతిపురాన్ని సందర్శించారు. క్రీడాకారులు ఎంతో దూరం నుండి వచ్చారని ఓపికతో జిల్లా క్రీడల్లో పాల్గొని విజేతలుగా నిలిచినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆదివాసీ యువకులు జాతీయ క్రీడల్లో పాల్గొని అంతర్జాతీయ స్థాయికి ఎదిగి ఆదర్శంగా నిలివాలన్నారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క జిల్లా క్రీడల్లో గెలుపొందిన విజేతలకు అభినందనలు తెలిపినట్లు తెలిపారు అంతేకాకుండా క్రీడల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతిని అందజేసినట్లు తెలిపారు. ఆదివాసీ యువకులు మారుమూల గ్రామాల నుండి భూపతిపురంలో నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడలకు రావడం నాలుగు రోజుల పాటు నిలకడగా గ్రామంలో ఉండి బహుమతిని గెలుచుకోవడం ఎంతో బాగుందని అన్నారు. తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా భూపతిపురం గ్రామస్తులు కూడా మాజీ సర్పంచ్ బడే రాంబాబు, తల్లడి లక్ష్మయ్య, తాటి మల్లయ్య, మైపతి అరుణ్‌కుమార్, యూత్ కమిటీ సభ్యులు 15 మంది యువకులు, స్నేహ బావాన్ని పెంపొందించుకునే విధంగా సేవలందించడం బాగుందని అన్నారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా లైట్లను ఏర్పాటు చేయడం త్రాగునీటి సౌకర్యం కల్పించడం, ఉదయం సాయంత్రం భోజనం పెట్టడం, వాళ్ళ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.డీ.ముజాఫర్‌హుస్సేన్, తాడ్వాయి సర్పంచ్ ఇర్పా సునీల్‌దొర, కామారం సర్పంచ్ రేగా కళ్యాణి, కాటాపురం మాజీ సర్పంచ్ ఎల్.నర్సయ్య, మాజీ ఎంపీటీసీ కోడి సతీష్, పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్‌గౌడ్, పల్నాటి నరేష్, భూపతిపురం యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 15:**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, తెలంగాణ టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు అనుముల మండలం పేరూరు గ్రామంలో ఆదివారం ఇంటిటికితెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, తెలంగాణ టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు అనుముల మండలం పేరూరు గ్రామంలో ఆదివారం ఇంటింటికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవరగన ఇన్‌చార్జ్ మువ్వా అరుణ్‌కుమార్ గ్రామంలో పార్టీ జెండాను అవిష్కరించి సభ్యత్వ నోమదు ను చేయించారు. అదే విధంగా గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో చేసిన అభివృద్ది పనులను, సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా వివరించి తెలియజేశారు. అనుముల మండలం పార్టీ అధ్యక్షులు ఉడుతూరి నర్సింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో షేక్ మైబెల్లి, నిడమనూరు మండల అధ్యక్షులు మందా తిరుపయతయ్య,



సీనియర్ నాయకులు కర్నె రమణారెడ్డి, కంచర్ల వెంకన్న, జానపాటి రామారావు, వట్టే సత్యం, బైరి కోటయ్య, గోపనబోయిన సత్యనారాయణ, బైరు శ్రీను, ఎస్.కె. ఫాతిమాబేగం, వెంకటరమణ, పుల్లయ్య పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్న అఘయిత్యాలను అరికట్టాలి

**హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 15:**

మహిళలు, దళితులు, గిరిజనులు, పేదలపైన జరుగుతున్న అఘయిత్యాలను, దాడులను అరికట్టాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. ఆదివారం హాలియాలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ మహిలలపై జరిగే దాడులకు పటిష్టమైన చర్యలు, సక్రమైన కౌన్సిలింగ్ లేదన్నారు. జిల్లా ఎస్పీ ప్రత్యేకమైన సమావేశం ఏర్పాటు చేసి బాధితుల పక్షాన నిలబడని పోలీస్ అధికారులను తక్షణమే మార్చాలని డిమాండఖ్ చేశారుమహిళలు, దళితులు, గిరిజనులు, పేదలపైన జరుగుతున్న అఘయిత్యాలను, దాడులను అరికట్టాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. ఆదివారం హాలియాలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ మహిలలపై జరిగే దాడులకు పటిష్టమైన చర్యలు, సక్రమైన కౌన్సిలింగ్ లేదన్నారు. జిల్లా ఎస్పీ ప్రత్యేకమైన సమావేశం ఏర్పాటు చేసి బాధితుల పక్షాన నిలబడని పోలీస్ అధికారులను తక్షణమే మార్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిందితులను కాపాడే పోలీసుల మవైఖరిని ఎండగడుతూ నిరసనలు తెలియజేయాల్సి వస్తుందన్నారు. తిరుమలగిరి(సాగర్) మండలం కొంపల్లి గ్రామంలో జరిగిన సంఘటన అత్యంత బాధాకరమన్నారు. బాధితురాలు దీపిక సహాయం కోసం మహిళా



సంఘాలను ఆశ్రయిస్తే నిందితుడు దీపిక తల పగలకొట్టి మహిళా సంఘాలపై చేయి చేసుకున్నారన్నారు. నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలన్నారు. అదే విధంగా అన్నారంలో జరిగిన హత్య అత్యంత దారుణమని, కాల్ డేటా అధారంగా నిందితులను బయటికి తీయాలని,అదే విధంగా అన్నారంలో జరిగిన హత్య అత్యంత దారుణమని, కాల్ డేటా అధారంగా నిందితులను బయటికి తీయాలని, కిరాయి హంతకుల పాత్ర పెరుగుతుందని, వారిని కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి దైద జానకమ్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా కంటి వెలుగు కార్యక్రమం

**త్రిపురారం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

అంధత్వ రహిత తెలంగాణ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం మండలంలోని పలు గ్రామాల్లో ముమ్మరంగా జరుగుతోంది. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ప్రత్యేక కంటి వైద్య నిపుణులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, వివిధశాఖల అధికారుల సమన్వయ సహకారంతో జనవరి 19 నుండి మే 3 వరకు మండలంలోని అరు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలోని 24 గ్రామపంచాయతీలలో సిహెచ్ఓ తావునాయక్, సూపర్‌వైజర్ లక్ష్మీనారాయణల అధ్వర్యంలోని రెండు బృందాలు కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శని, ఆదివారాలతో పాటు, ఇతర ప్రభుత్వ సెలవు దినాలను మినహాయించుకొని అన్ని పని దినాలలో ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం 18 ఏళ్లు పై బడిన వయోజనులందరూ కంటి సమస్యలపై అయా కేంద్రాల్లో వైద్య పరీక్షలు చేయించుకుంటే అవసరమైన వారికి, ఉచితంగా మందులు అద్దాలతో పాటు అవసరం ఉన్న వారికి కంటి అపరేషన్లు రిఫర్ చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 13630 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 2350 మందికి ఉచితంగా మందులు 630మందికి అద్దాలు అందజేసినట్లు తెలిపారు. అదే విధంగా 1979 మందికి రీడింగ్ గ్లాసులు అందజేసినట్లు తెలిపారు.కంటి వెలుగు



కార్యక్రమంపై స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు వైద్యరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులు, అశా కార్యకర్తలు తదితరులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమం విజయవంతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అయన వెంట వైద్యులు మోహసిరాజుద్దీన్, సంజయ్‌లున్నారు.

# నిబంధనలు పాటించండి..నిర్దేశిత మద్దతు ధర పొందండి

**త్రిపురారం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

రైతులు మధ్య దళారులను ఆశ్రయించకుండా తాను పండించిన పంటలను వారి ముంగిట్లోనే గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించే రైతులు ప్రభుత్వ నిబంధనలు పాటించి నిర్దేశిత ధర పొందాలని ఎంపిపి అనుముల పాండమ్మ అన్నారు. ఆదివారం మండలంలోని లచ్చితండా, మాటూరు, వస్రాతతండా గ్రామాల్లో ఐకెపి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జడ్‌పిటిసి ధనావత్ భారతి, నిడమనూరు ఎంఎసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎపిఎం అశోక్‌కుమార్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించే రైతులు 17శాతం లోపు తేమ, తాలు, మట్టి పెల్లలు లేకుండా తమ కల్లాల వద్ద అరబెట్టుకొని విక్రయ కేంద్రాలకు తరలించాలన్నారు. అక్కడ ధాన్యం రాశులను పరిశీలించిన వ్యవసాయాధికారులు నాణ్యత ధృవీకరించిన అనంతరం రైతు పొలం పాస్‌పుస్తకంతో పాటు అదార్‌కార్డు బ్యాంక్ పాస్‌పుస్తకం(అదార్‌బ్యాంక్ ఎకౌంట్‌కు లింక్ అయిన ఫోన్‌నెంబర్ గల) అదించాలని, రైతులకు ఓటిపి వచ్చిన అనంతరమే సీరియల్ ప్రకారంగా కాంటాలు వేయించుకొని నిర్వాహకులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మంగ్తానాయక్, నగరా గౌతమి, వాంకుడోతు లలిత, నాయబ్ తహాశీల్దార్ గాదె సైదులు, ఎంఆర్ఐ గుండెబోయిన సైదులు, ఎంపిటిసి రవి, నాయకులు మదువు వెంకటేశ్వర్లు, వెంకట్రాంనాయక్, బాలునాయక్, బిచ్చు,



సంఘబంధం అధ్యక్షులు శ్రీదేవి, కైక, సుజాత, సిసి హేమనాయక్, మార్కెటింగ్ సిఆర్‌పి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# మంటలు అదుపు చేయాలి

**మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త**



అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు అందోళన చెందకుండా మంటలను అదుపులోకి తెచ్చే చర్యలు చేపట్టాలని మిర్యాలగూడ ఫైర్ ఆఫీసర్ రాజు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆదివారం పట్టణంలోని ప్రైవేట్ అసుపత్రి నిర్వాహకులకు అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదాల నియంత్రాలు బహుళ అంతస్తుల భవనాల్లో ఫైర్ సెఫ్టీ యంత్రాలు బిగించుకోవాలని, మంటలు అదుపులోకి తెచ్చే గ్యాస్ సిలిండర్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది బీకు, అయ్యన్న, సతీష్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణ పనులకు ఉపయోగించే వాహనాలను ప్రారంభించిన ప్రభుత్వ విఫ్

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట పురపాలక సంఘ పట్టణ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా పట్టణంలో డోర్ టు డోర్ చెత్త సేకరణ నిమిత్తం, నీటి సరఫరా నిర్వహణ నిమిత్తం కొనుగోలు చేసినటువంటి రెండు స్వచ్ఛ ఆటోలను, రెండు వాటర్ ట్యాంకర్స్‌లను ప్రభుత్వవిఫ్, ఆలేరు నియోజకర్గం శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ ఎరుకల సుధా హేమందర్ గౌడ్, వైస్ చైర్మన్ కాటం రాజు, కౌన్సిలర్స్ బూడిద సురేందర్, సీసా విజయలక్ష్మి కృష్ణ గౌడ్, మాలోతు సరోజ హరీష్, దండబోయిన అనిల్, కొ ఆప్షన్ మెంబర్స్ పెరబోయిన పెంటయ్య, ఎస్.డి.బాబా, ఎండి.రిజ్వాన, పి.చక్రపాణి, కమీషనర్, కె.నరేష్‌రెడ్డి, మనేజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, డి.కిరణ్‌బాబు, ఎస్,ఇస్తారి, జూనియర్ అసిస్టెంట్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అగ్నిమాపక అవగాహన

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట పట్టణంలో అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా ఆదివారం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫైర్ ఏజెన్సీ జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ .. అకస్మాత్తుగా మంటలు చెలరేగినా ఇంటిలోని నుండి వంట గ్యాస్ బండ నుండి మంటలు చెలరేగినా వాటిని ఎలా అదుపుచేయాలని వివరించారు. అలాగే మంటలు అదుపు చేయ విషయమై ప్రజలు అడిగిన ప్రజలను నివృత్తి చేశారు.

# కల్లుగీత కార్మిక సంఘం జెండాలు ఊరురా ఎగరాలి: బెల్లంకొండ వెంకటేశ్వర్లు



పెన్‌పహాడ్, ఏప్రిల్ 16, (ప్రభాతవార్త): మండల పరిధిలోని అనాజీపురం గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం సొసైటీ అధ్యక్షులు అబ్బగాని కాశయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కల్లుగీత కార్మిక సంగం జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆదివారం ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు విచ్చేసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లు గీత కార్మిక సంఘం 65 సంవత్సరాలు పురస్కరించుకొని ప్రతి ఊరులో సంఘం జెండా గద్దెలు నిర్మించి జెండాలు ఎగరవేయాలని అన్నారు. 65 సంవత్సరాల ప్రస్థానంలో కల్లు గీత కార్మిక సంఘం గీత కార్మికుల కోసం అలుపెరగని పోరాటాలు చేసి సాధించిన విజయాలను అందరికి అర్థమయ్యేలా వివరించాలన్నారు. చెట్ల పెంపకానికి ప్రభుత్వం ప్రతి గ్రామానికి 5 ఎకరాల భూమి కొని ఇవ్వాలని నిరుద్యోగి యువకులకు ఉపాధి కల్పించుటకు నీరా ప్రాజెక్టులు నెలకొల్పి తాటి ఈత ఉత్పతులను ప్రోత్స హించాలని కోరారు. గీత కార్మి కులకు పెన్షన్ 5000 ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత సంఘం మండల అధ్యక్షులు పొడి శెట్టి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు బోడ సైదులు, బోడ పరశురాములు, యల్క సైదులు, పందిరి సైదులు, తండు వీరయ్య, తండు చిన్న సైదులు, తండు పెద్ద సైదులు, జానకిరాములు, వెంకటయ్య, మైసయ్య, లింగయ్య, నక్క సైదులు, బొడ్డు వెంకన్న, అబ్బగాని సరిత తండు ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కో హటావో దేశ్ కో బచావో

తుంగతుర్తి, ఏప్రిల్ 16, (ప్రభాతవార్త): కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతతత్వ విధానాలతో రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి వెల్లంల యాదగిరి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఇంటింటికి సీపీఐ ప్రచారంలో భాగంగా మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బీజేపీ హటావో దేశ్ కో బచావో అనే నినాదంతో సీపీఐ ఇంటింటికి ప్రచార యాత్రలో భాగంగా ప్రజల ముందుకు ఈ నినాదాన్ని తీసుకు వెళ్తున్నట్లు తెలిపారు. రైతుల సమస్యలు కార్మిక సమస్యలు పరిష్కరించకుండా కార్పొరేట్ తొత్తులుగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. దేశ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్న బీజేపీని ఇంటికి సాగు పంపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సమగ్ర అభివృద్ధి కోసం పాలకులు పాటుపడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం



జిల్లా గౌరవాధ్యక్షులు మాజీ జెడ్‌పీటీసీ మురగుండ్ల లక్ష్మయ్య, ఏఐటీయుసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ న్యాయవాది రాజారామ్, సీపీఐ మండల నాయకులు పాల్వాయి పున్నయ్య, ఎండీ ఇక్బాల్, శ్రీకాంత్, షహీదా, సోమయ్య, బిక్షం, ఆంధ్రయ, ప్రజానాట్యమండలి కళాకారులు జంపాల మల్లయ్య, బృందం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ పాల సొసైటీ పాలకవర్గం సమస్యలను పరిష్కరించాలి

ఆలేరు, ఏప్రిల్ 16, (ప్రభాతవార్త):



ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న శ్రీ కృష్ణ పాల సొసైటీ పాలకవర్గం పాల సొసైటీ సమస్యను పరిష్కరించాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆదివారం యాదగిరిగుట్ట గొంగిడి నిలయంలో గొంగిడి దంపతులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం అధ్యక్షులు మల్లారెడ్డి సంబిరెడ్డి, డైరె క్టర్లు జల్లి నరసింహులు, మొరిగాడి అశోక్, గాండ్ల చంద్రయ్య, మొరిగాడి వందన, దూడల సురేష్, సిద్దిరాములు, బలరాం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పుట్ట మల్లేష్, వెంకటేష్, ఆడేపు బాలస్వామి,పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు

పెన్‌పహాడ్, ఏప్రిల్ 16, (ప్రభాతవార్త):



రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు, ఆదివారం మండల కేంద్రంలోని మజీద్‌లో 50 మంది ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ ముస్లిం పవిత్ర మాసం రంజాన్ అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముస్లిం పెద్దలు, ముస్లిం సోదరులకు తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్

## నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి

తిప్పర్తి, ఏప్రిల్ 16, (ప్రభాతవార్త):



మతసామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం అని నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. తిప్పర్తి మండల కేంద్రంలోని మసీద్‌లో ప్రభుత్వం ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఆయన మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న ముస్లిం నిరుపేద కుటుంబాలకు షాదీ ఇతర కార్యక్రమాలకు రూ. 15లక్షల సాయంతో హాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. సాధికార అభివృద్ధికి రూ. 20లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. మండలంలో ఉన్న ముస్లింలతో పాటు ముస్లిం పవిత్ర రంజాన్ సందర్భంగా ఉచితంగా దుస్తులు అందజేయడంతో పాటు వారికి అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ముస్లింలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ ఇమామ్‌బాబు, జెడ్పి ఫ్లోర్ లీడర్‌పాశంరామ్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, తాహశీల్దార్ కృష్ణయ్య, మండల కో ఆప్షన్ మహ్మద్ సోహేల్, బాబర్, పాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సర్పంచులు రమేష్, ఎస్.కె. మోహిజు, రంజాన్, లోడంగి గోవర్ధన్, కందుల లక్ష్మయ్య, కొమ్ముగిరి వనపర్తి నాగేశ్వర్‌రావు, దాసరి రవీందర్, ఎస్‌కె పాషా, కే.హాలీ, వివిధ గ్రామాల ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఇఫ్తార్ విందును విజయవంతం చేయాలి

ఆలేరు, ఏప్రిల్ 16, (ప్రభాతవార్త):



ఆలేరు పట్టణ కేంద్రంలో రేపు జరిగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ఇఫ్తార్ విందు విజయవంతం చేయాలని మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎండీ ఫయాజ్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పాల కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ రేపు స్థానిక వైఎస్ఎన్ గార్డెన్‌లో సాయంత్రం 6 గంటలకు జరిగే ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారని ముఖ్యఅతిథులుగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. ఆలేరు నియోజకవర్గ ముస్లిం మైనార్టీ సోదరులందరూ ఇఫ్తార్ విందును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నేడే కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

తుంగతుర్తి, ఏప్రిల్ 16, (ప్రభాతవార్త): మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంతో పాటు పేద ముస్లింలకు రంజాన్ దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ రాంప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ హాజరవుతున్నట్లు తెలిపారు.

# రైతులను రాజుగా చూస్తున్న కేసీఆర్

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 16 (ప్రభాతవార్త)



దేశానికే వెన్నెముకగా ఉండాల్సిన రైతన్నలకు ఎప్పటికిరకు ఏ ప్రభుత్వం ఇవ్వనటువంటి ప్రాధాన్యతనిస్తూ వారికి రైతు బంధు రైతు భీమా వంటి పథకాలతో పాటు వడ్డీ లేని రుణాలు, సబ్సిడీ ఎరువులను అందించి వారిని రాజులుగా చూస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో అని నల్లగొండ జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని పలు గ్రామాలలో ఐకేపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.మండలంలోని నెమ్మాని , శాపల్లి, నక్కలపల్లి, పల్లెపహాడ్, అక్కెనపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు గంట్ల నర్సిరెడ్డి, కర్నాటి ఉపేందర్, ఈద మాధవి నర్సింహ్మా, రాంచంద్రారెడ్డి, చంద్రశేఖర్, ఎంపిటిసిలు కనుకు అంజయ్య, కల్మకొలను లక్ష్మమ్మ మోహన్ రెడ్డి, చిరబోయిన సావిత్రి కుమారస్వామి, మండల వ్యవసాయ అధికారి గిరి ప్రసాద్, ఏపిఎం శ్రీనివాస్, ఐకెపి సిబ్బంది,ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికసాయం అందజేత

నాగారం 16 (ప్రభాతవార్త



నాగారం మండల కేంద్రానికి చెందిన బొబ్బలి శివకుమార్ శనివారం ప్రమాదవశాత్తు మృతి చెందగా ఆదివారం ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మృతుని కుటుంబానికి కార్యకర్తల ద్వారా ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, ఎంపి పిఆర్‌ఓ సైదులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సోమన్న, వెంకటబిక్షం, కదారి సోమయ్య, జాజుల వీరయ్య, ప్రతాప్, నాగరాజు, సాయికుమార్, దశరథ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మనోవికాసానికి కళలు దోహదపడతాయి

- కలెక్టర్ ఆర్.వి.కర్ణన్






మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తులు మూడు రకాల కళలు వ్యక్తిత్వ వికాసంలో భాగమవుతాయని, వాటిలో ముఖ్యంగా సంగీతము, నాటకము, కవిత్వం అనేవి ప్రధాన పాత్ర పోషిస్తాయని మనలో దాగి ఉన్నటువంటి ఈ లలిత కళలను వెలికి తీసినప్పుడే వ్యక్తి ఉన్నతుడుగా తీర్చిదిద్దబడుతాడని ఆయన అన్నారు. పుస్తకం, సంగీతం, క్రీడలు భవిష్యత్తులో ఉపయోగపడతాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్వరమాధురి అనే పేరుతో అంతర్జాల వేదికగా ప్రతి ఆదివారం ఉదయం 9 నుండి 10 గంటల వరకు కెబి శర్మ సంగీత పాఠాలు నేర్పించడం గొప్ప విషయమని ఈ సందర్భంగా కె.బి.శర్మను కలెక్టర్ అభినందించారు. అనంతరం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్‌ప్రసాద్ లాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సంగీతంలో శిక్షణ ఇవ్వడం దీనికి తెలంగాణలోనే ప్రథమంగా కరీంనగర్ వేదిక కావడం శుభ పరిణామం అన్నారు. పిల్లలకు సరైన సందర్భంలో సరైన జ్ఞానాన్ని, విద్యను అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారని, అందనంత ఎత్తుకు ఎదుగుతారని, పిల్లల్లో ఉన్న సృజనను బయటకు తీసుకురావడానికి జిల్లా విద్యాశాఖ సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, కేవలం 15 వారాల కాలంలోనే 35 మంది విద్యార్థులు దేశభక్తి, దైవభక్తి గీతాలను ఆలపించడం చాలా గొప్ప విషయమని ఆయన పేర్కొన్నారు. ఆన్లైన్‌లో నేర్చుకోవడానికి జూమ్ వేదికను అందించి నిరావాటంగా కార్యక్రమం కొనసాగడానికి సహకరించిన ఉపాధ్యాయుడు జరంగ మనోహర్‌రెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా సంగీతం నేర్పిన ప్రముఖ సంగీత విద్వాంసులు కే.బి.శర్మను, సహకారం అందించిన జంగ మనోహర్‌రెడ్డిని కలెక్టర్ ఘనంగా సన్మానించారు. పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలను అందించారు. విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, సంగీతకార్లు దాదాపు 200 మందిపైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అవధాని, సాహితీ గౌతమి అధ్యక్షులు డాక్టర్ గంద్ర లక్ష్మణరావు, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి మారం స్వదేశీకుమార్, జిల్లా విద్యాధికారి సిహెచ్.జనార్దన్‌రావు, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి కె.అశోక్‌రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి చాడా జైపాల్ రెడ్డి, గాజుల రవీందర్, జంగా మనోహర్‌రెడ్డి, నంది శ్రీనివాస్, కె.ఎస్.అనంతాచార్య, డాక్టర్ కల్వకుంట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మూడు తండాల రోడ్ల అభివృద్ధికి రూ.1.85 కోట్లు నిధులు మంజూరు

- రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి ఈశ్వర్

మొదటి పేజీ తరువాయి..

రాజారాంపల్లి తండాలో బిటి రోడ్డుకు రూ.33.75 లక్షలు, మద్దులపల్లి తండాకు రూ.51 లక్షలు, కీచులాటపల్లి నుండి నర్సింగపూర్ తండా రోడ్డు కోసం రూ.99.75 లక్షలు మంజూరైనట్లు తెలిపారు.

## నేడు మండలంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ పర్యటన



**పెగడపల్లి, ప్రభాతవార్త :** నేడు మండలంలో రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పర్యటన ఉన్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న తెలిపారు. పెగడపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం, మద్దులపల్లిలో పలు అభివృద్ధి పనులు, ఆరవెల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిచనున్నట్లు తెలిపారు.

# బిఆర్ఎస్ కార్యకర్తలే మన బలం, బలగం

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బి. వినోద్ కుమార్, మానకొండూరు ఎమ్మెల్యే, డా. రసమయి బాలకిషన్



**మానకొండూరు, ప్రభాత వార్త:** తెలంగాణ ఉద్యమంలో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే మన బలం, బలగమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బి. వినోద్ కుమార్, మాన కొండూరు ఎమ్మెల్యే, డా. రసమయి బాలకిషన్ స్పష్టం చేశారు. మానకొండూరు మండలం గంగిపల్లి గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాయకులకు, డప్పు చప్పుళ్ళు, కోలాటం నృత్యాలతో తమ అభిమాన నాయకులపై స్థానిక ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు భారీ సంఖ్యలో గులాబీ గూటికి చేరగా వినోద్ కుమార్, రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జీవి రామకృష్ణ రావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం సిఎం కేసీఆర్ దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక పథకాలను తీసుకువచ్చారని అన్నారు. తెలంగాణ వచ్చాక రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. 8 ఏళ్ళ పాలనలో గంగిపల్లి గ్రామంలో అన్ని కుల వర్గాల భవనాలు, మహిళా భవనం, సిసి రోడ్లు పలు అభివృద్ధి పనులను చేసుకున్నామన్నారు. ముందుగా గంగిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గౌడ సంఘ భవనం, యాదవ సంఘం భవనాలను ప్రారంభించారు. అలాగే శంఖుస్థాపను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేపట్టారు. గ్రామ సర్పంచ్ మాసం శాలిని సాగర్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులకు ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి శేఖర్ గౌడ్, గ్రామ సర్పంచ్ మాసం శాలిని సాగర్, ఉప సర్పంచ్ తాళ్ళపల్లి సంపత్ గౌడ్, ఎంపిటిసిలు చలగంటి సంపత్, రంగు భాస్కరాచారి, కరీంనగర్ కార్పొరేటర్ వాల రమణారావు, మానకొండూరు సింగిల్ విండో చైర్మన్ నల్ల గోవిందా రెడ్డి, వైస్ చైర్మన్ పంజాల శ్రీనివాస్, యాదవ సంఘం అధ్యక్షులు సమ్మయ్య, ఉపాధ్యక్షులు రాజ్ కుమార్, గౌడ సంఘం అధ్యక్షులు కోడూరు శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు వాల అంజీత్ రావు, రెడ్డి సంపత్ రెడ్డి, ముల్కల సుధారాణి, కరుణాకర్, నల్గొండ తిరుపతి గౌడ్, కరుణాకర్ గౌడ్, మధు పాల్గొన్నారు.



# బీఆర్‌మౌళికి మంత్రి కొప్పుల చేతుల మీదుగా దళిత రత్న అవార్డు

- స్వచ్ఛంధ ప్రజాసేవా కార్యక్రమాలలో విశేష సేవల్ని అందించినందుకు



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** వివిధ రంగాలలో స్వచ్ఛంధంగా ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహించిన వారిని గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డా: బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని దళిత రత్న అవార్డులను ఆదివారం రోజున జరిగిన కార్యక్రమంలో ప్రధానం చేసింది. ఇందులో భాగంగా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన బొలుమల్ల రాజమౌళి సాంఘిఖ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా ఈ దళిత రత్న అవార్డు తీసుకున్నట్లు రాజమౌళి తెలిపారు. వీరు తెలంగాణ ఉద్యమ సమయంలో తన ఆట పాట, కోలాటం, వీధి నాటకం, గొల్లసుద్దులు, చిత్రలేఖనం వంటి అంశాలలో ప్రతిభ కనబరిచినందుకు, అలాగే బడుగు బలహీన వర్గాల ప్రజలను చైతన్య పరిచినందుకు గాను దళిత రత్న అవార్డుకు ఎంపికైనట్లు సమాచారం. ఈ అవార్డుకు సహకరించిన మాలమహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్, మాలమహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదండపురం సత్యనారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాటరీ వెంకటస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాసిరి మల్లిఖార్జున్, దార సత్యం, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వెన్న రాజులకు బొలుమల్ల రాజమౌళి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు పొందడం పట్ల మండల దళిత సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేసి రాజమౌళిని అభినందించారు.

# సార్ మాకు జూనియర్ కళాశాల ఏర్పాటు చేయండి

- బుగ్గారం మండలం విద్యార్థులు తల్లిదండ్రుల ఆవేదన
- 2023-24 విద్యా సంవత్సరానికి తరగతులు నిర్వహించాలని వినతి
- ఒకే బస్సు రావడంతో విద్యార్థులు బస్టాండ్‌పై ఎక్కి
- ప్రమాదకరంగా ప్రయాణించడం

**బుగ్గారం,ప్రభాతవార్త :** బుగ్గారం మండలం ఏర్పాటయి సంవత్సరాలు గడుస్తున్న విద్యార్థులు చదువుకోవడానికి స్థానికంగా జూనియర్ కళాశాల లేక జిల్లా కేంద్రమైన జగిత్యాలకు వెళ్లవలసి వస్తుంది.సరైన సమయంలో బస్సు లేక అదనంగా ఒక ట్రిప్పు బస్సు సౌకర్యం కల్పించడంతో విద్యార్థులు ఇబ్బందికరంగా కళాశాలకు వెళ్లడం జరుగుతుంది.కొన్ని సందర్భాల్లో బస్సులో స్థలం లేక బస్సు యొక్క సాంథ్‌పై నిలబడి ప్రమాదకరంగా ప్రయాణించడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం మండలం నుండి 100 నుండి 150 వరకు విద్యార్థులు పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించి జిల్లా కేంద్రానికి చదవడానికి వెళ్తుంటారు.మండల కేంద్రానికి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జూనియర్ కళాశాల ఏర్పాటు కొరకు స్థలం అనువు గా ఉంది. ఈ మధ్యకాలంలో అదనపు తరగతుల గదుల నిర్మాణం చేపట్టారు.ఈ గదులలో కూడా కళాశాల తరగతులు నిర్వహించే సౌకర్యం ఉంది.వచ్చే విద్యా సంవత్సరం 2023-24 లో తరగతులు నిర్వహణ చేపట్టాలని మండల పేద విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని మండల ప్రజలు కోరుచున్నారు.స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు మంత్రి కొప్పుల ఈశ్వర్ దృష్టికి తీసుకెళ్లి రాబోయే విద్యా సంవత్సరానికి తరగతులు ప్రారంభించేలా చూడాలని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా ఆడపిల్లలను విద్యకు దూరం కాకుండా చూడాలని,ఆర్థికంగా ఉన్నవారు ప్రైవేట్ కాలేజీలలో,హాస్టల్లో ఉండి చదువుకుంటున్నారు.మండల కేంద్రానికి కళాశాల ఏర్పాటు చేసి తరగతుల నిర్వహణ చేపట్టినట్టయితే మండలంలోని విద్యార్థులు చదువుకు దూరం కాకుండా ఉండగలుగుతారని ప్రజల భావన ఉన్న గదులలో క్లాసులు నిర్వహణ జరిగినట్లయితే పేద విద్యార్థులకు మేలు కలుగుతుందని ఈ విద్య సంవత్సరం ప్రారంభానికి కృషి చేయాలని కోరుచున్నారు.



